

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18, జూన్ 2025 | 16 పేజీలు





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : మృగశిర కార్తె ప్రవేశించి వారం రోజులు గడిచింది. తొలకరి పలకరించింది. తేలికపాటి వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. వానాకాలం వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. దుక్కులు దున్ని జీలుగ విత్తనాలు చల్లారు. మరో నెల రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెట్టుబడి అవసరం. రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఎకరానికి 6000 రూపాయలు ఈనెల 16న జమ చేసింది.

## విడతలవారీగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ



- కొత్త పట్టాలు పొందిన రైతులు దరఖాస్తులు చేసుకునేందుకు నేడు తుది గడువు
- సరిపడ కేటాయించని యూరియా
- రైతులకు తప్పని తిప్పలు
- ఊపందుకుంటున్న వానాకాలం వ్యవసాయ పనులు

13వ పేజీలో...



## వస్త్ర పరిశ్రమ సొసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలి

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీకు ప్రభుత్వ ప్రణాళిక

8 లో..



## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

16వ పేజీలో...













## కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు : ప్రిన్సిపల్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి

కమలాపూర్, ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు హైదరాబాద్ లోని పేరున్న ఇంజనీరింగ్ కళాశాలల్లో నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్య ఉచితంగా అందించబడుతుందని కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఉత్తమ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత విద్య, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం అందించే ఉచిత విద్యతో పాటు,నాణ్యమైన బోధన,ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్స్,విశాలమైనలైబ్రరీ, సైన్స్ విద్యార్థులకు ప్రత్యేక ప్రయోగశాలలు, ఉచిత మంచినీటి వసతి, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్య బోధన ఉంటుందన్నారు.దూర ప్రాంత విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రైవేట్ కళాశాలలను నమ్మి డబ్బు వృథా చేసుకోకుండా ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించి మీ పిల్లల భవిష్యత్తును మెరుగు పరుచుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. అందుబాటులో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

### ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన

కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన చేస్తున్నామని సీనియర్ లెక్చరర్ గిరవేన కుమార్ తెలిపారు. ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వీక్లీ, మంత్లీ టెస్టు నిర్వహిస్తామన్నారు.ప్రత్యేక తరగతులు నిర్వహించి కాంపిటీటివ్ కోర్సులకు అనుగుణంగా అపారమైన బోధనా అనుభవం, ఉన్నత విద్యార్హతలున్న లెక్చరర్లచే విద్యాబోధన జరుగుతుందని సీనియర్ లెక్చరర్ గిరవేన కుమార్ తెలిపారు.

## నేటి నుంచి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో జూన్ 18, 2025న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ నిర్వహించబడతాయని, ఈ ఎంపిక పోటీలు ఆదిలాబాద్, కరీంనగర్, హాకీంపేటలో అడ్మిషన్స్ కొరకు మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుందని పిడి దస్రు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ, 2016 సెప్టెంబర్ 1 నుండి 2017 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు, 3వ తరగతి పూర్తి చేసి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని మండల విద్యాధికారి శ్రీధర్, పిడి దస్రు ఈ సందర్భంగా తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు అక్షరాభ్యాసంతో చదువు నేర్చుకోవడం ఆరంభం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆంగ్ల విద్యను అందించడానికి అంగన్వాడి టీచర్లు సంసిద్ధతతో ఉన్నారని, అంగన్వాడి కేంద్రాలు కారణాల పాలన కేంద్రాలుగా పేరుగాంచాయని అన్నారు. ఈ అక్షరాభ్యాసం కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సురేఖ, వసంత, స్నేహలత, పుష్పలత, పద్మ, ఆయా మరియమ్మ, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా కలిసి బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగును రూపుదిదుద్దాం.

### బాల్య వివాహ నిరోధక అధికారి సీడీపీఓ ఈపి ప్రేమలత.

**ఏటూరునాగారం రూరల్,జూన్ 17, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో మండలం లోని పంచాయతీ కార్యదర్శులకు బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్య వివాహ నిరోధక అధికారిణి మరియు ఏటూరునాగారం సీడీపీఓ ఈపి ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాల్య వివాహాలు సవాల్ గా మారాయని, మారుమూల ప్రాంతాల్లో వివిధ కారణాలతో బాల్య వివాహాలు నమోదవుతున్నాయని అన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులుగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించాల్సి ఉన్నందున, బాల్య వివాహాల నిర్మూలనలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. బాల్య వివాహ రహిత జిల్లాగా ములుగు ను రూపుదిద్దడమే లక్ష్యంగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం ఎంపీవో బి కుమార్ మాట్లాడుతూ ఏటూరునాగ్నార మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ తమ గ్రామ పంచాయతీలను బాలలకు స్నేహపూర్వకంగా తీర్చి దిద్దేందుకు జిల్లా బాల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆ తదుపరి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ ఓదెలు పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై శిక్షణ ను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివ్ నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సం.లు నిండని అమ్మాయిలు 21 సం.లు నిండని అబ్బాయిలకు వివాహం చేయడం చటరీత్యా నేరం అని అన్నారు. ఎవరైనా బాల్య వివాహానికి ప్రోత్సహించిన, సహకరించినా, జరిపించిన అటువంటి వారందరికీ చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

వాజేడు ప్రభాత వార్త



మండల పరిధిలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అయ్యావారిపేట,పేరూరు మరియు కడేకల్ గ్రామాలలో డాక్టర్ రాహిల్ గారి ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.అయ్యావారిపేట గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో 50 మందికి పరీక్షలు చేసి చికిత్స చేసి 25 మందికి అసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి చికిత్స అందుతున్న విధానాన్ని వారి యొక్క ప్రస్తుత పరిస్థితిని గమనించి పరీక్ష చేసి చికిత్స చేసి జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన వచ్చే హైపర్ టెన్షన్ (బి పి) మరియు డయాబెటిక్ (షుగర్) జబ్బులు, గుర్తించారు. బిపి ఉన్నవారు రోజుకి ఐదు గ్రాములకు మించకుండా ఉప్పు తీసుకుంటూ ఒత్తిడి లేని జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయవలెనని తెలియజేశారు.షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి మనం తినే ఆహార పదార్థాలలో ఎక్కువ షుగర్ ఉన్న ఆహారపదార్థాలను తీసుకోకుండా అనగా భూమిలో పండే గడ్డలు మరియు అన్నం మరియు గోధుమలు మితంగా తినాలని తీపి పదార్థాలు అసలే తినకూడదని తెలియజేశారు.వాతావరణ మార్పులు మరియు దోమల వలన వచ్చే వ్యాధుల నుండి దోమలు పుట్టకుండా కొట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమతెరలు వాడుకుంటూ కాచి చల్లార్చిన నీళ్లు తాగవలెనని వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సలహా ఇచ్చారు.కడేకల్ గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో 35 మంది కి పరీక్షలు చేసాము ఈ గ్రామంలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక సరిహద్దున ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రంతో వివాహ సంబంధాలు కలిగి ఉండుట వలన బంధువుల రాకపోకలు నిత్యం జరుగుతూ ఉంటాయి కాబట్టి మలేరియా తీవ్రత పెరుగుతుంది దీని అరికట్టుటకు వలసలు వెళ్లిన రాకపోకలు సాగించిన వారి కుటుంబ సభ్యులను గుర్తించి మలేరియా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు.రెండు గ్రామాలు కలిపి ఐదుగురికి జ్వరాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, ఏఎన్ ఎమ్ శ్రీదేవి హెల్త్ అసిస్టెంట్ తిరుపతి,ఏఎన్ ఎమ్ శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

**పభాతవార్త ఏటూరునాగారం జూన్ 17:**

ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సోయం వరుణ్ 30 సంవత్సరాలు ఏటూరునాగారం ఎలక్ట్రీషియన్ గా విధులు నిర్వహిస్తున్న సోయం వరుణ్ కుమార్ సోమవారంరాత్రి విధులు ముగించుకుని తన స్వగ్రామమైన భూటారానికి వెళ్లే క్రమంలో తుపాకులగూడెం రోడ్డు పై రాత్రి 8 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వరుణ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అరుణ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి దీంతో స్థానికులు వైద్యశాలకు తరలించగావరుణ్ ను స్థానిక వైద్యులు పరిశీలించి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఎంజిఎంకు తరలించారు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో సర్జరీ చేసే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు

## అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారం అందుతుందని, నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. కాబట్టి మండల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి భవిష్యత్తుకు మంచి బాట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ హేమలత, గ్రామైక్య సంఘాల సభ్యులు నిర్మల, కవిత, పాఠశాల చైర్మన్ హరిని, ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు తేజస్విని, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన బీజేపీ శ్రేణులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



నూతనంగా వెంకటాపూర్ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చల్లా రాజు ని మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ మరియు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, అల్లె శోభన్, మండల ఉపాధ్యక్షులు కారుపోతుల దేవేందర్, రెడ్డి శ్రీను, గంగుల రాజ్ కుమార్, గిరిబాబు, కంచు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడినా గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మాల్యాల మల్లేశం గౌడ్ సాయంత్రం ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుండి జరిపడి తీవ్ర గాయాలయ్యాయి,మల్లేశం కుటుంబ పోషణ నిమిత్తం వృత్తి పనైనా తాటి చెట్లను ఎక్కి జీవనోపాధి పొందుతూ ఉంటున్న తరుణంలో రోజులగానే సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి చుట్టూ ఉన్నవారు గమనించి మల్లేశం ను ఆసుపత్రికి తరలించారు.

## దళితబంధు రెండోవ విడతకు దరఖాస్తు చేసుకోండి

**◗మున్సిపల్ కమీషనర్ అయాజ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ఉన్న దళితబంధు లబ్దిదారులు వారికి గతంలో మొదటి విడుత పొందిన లబ్దిదారులు, తిరిగి రెండోవ విడుత నిధులకు సంబంధించి ఏడు రోజులలోపు స్థానిక మున్సిపల్ కార్యాలయం, వార్డు ఆఫీసర్లకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తుకు దళితబంధు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుల దృవీకరణ పత్రం, మొదటి యూనిట్ బిల్స్, రెండోవ విడుత కోటేషన్, ఫర్మ్ నోటరీతో పాటు సంబంధిత నోటరీతో పాటు జిరాక్స్ కాపీలు జతపర్చి, మున్సిపల్ కార్యాలయంలో అప్పగించాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు. ఈ దరఖాస్తులను కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కానీ, ఇతర మధ్యవర్తులు గానీ, డబ్బులు డిమాండ్ చేసినచో.. ఆధారాలతో సహా ఎసిబి అధికారులకు గానీ, కమీషనర్‌కు గానీ నేరుగా ఫిర్యాదు చేయాలని, చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, నిర్భయంగా ఎవరికి వారే దరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ ఆయాజ్ విజ్ఞప్తి చేసారు.

## రోడ్డు ప్రమాదంలో కట్ట లింగంపేట యువకుడు మృతి

చందుర్తి జూన్ 17 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన మారుపాక హరీష్ (26) అననే యువకుడు కథలాపూర్ మండలం లోని కలికోట గ్రామంలో పెద్దమ్మ ఆలయ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు, హరీష్ తన అత్తగారి ఊరు కథలాపూర్ కు ద్విచక్ర వాహనం పల్సర్ పై వెళ్తుం డగా బైకు పైనుండి కిందపడడం తో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు, హరీష్ హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో కాఫీ బార్ లో పనిచేస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు, హరీష్ భార్య సుప్రజ ఎనిమిది నెలల గర్భవతి అని కుటుంబ సభ్యులు తెలిపారు, మృతుడి తల్లిదండ్రులు అమ్మాయి, దేవయ్య సంఘటన స్థలానికి చేరుకునిరోదించడం కలచి వేసింది,పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు, హరీష్ మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు,గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి. శవాన్ని పోస్టుమార్టం కోసం జగిత్యాల జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## నీలి చిత్రాలు సెల్ ఫోన్లలో నింపి యువతను భ్రష్టుపట్టిస్తున్న కేసులో నిందితుడికి రెండేళ్ల కారాగార శిక్ష

**◆సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ రీ.కృష్ణ**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



నీలి చిత్రాలు సెల్ ఫోన్లలో నింపి యువతను భ్రష్టుపట్టిస్తున్న కేసులో సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ మంగళవారం నిందితుడికి రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఈ కేసుకు సంబందించిన వివరాలను సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్లకు చెందిన ఆడెపు రాజు, వెంకంపేటలో ఎస్.ఆర్.ఆర్. సెల్ పాయింట్ అనే పేరుతో మొబైల్ షాప్ నడుపుతూ, కంప్యూటర్లో నీలి చిత్రాలు లోడ్ చేసి వాటిని యువత సెల్ ఫోన్లలో నింపుతూ వ్యాపారం చేసేవాడు. ఫిబ్రవరి 9, 2017న సిరిసిల్ల పోలీసులు దాడి చేసి కంప్యూటర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ముందుగా సిరిసిల్ల ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ ప్రవీణ్ 2024 ఆగస్టు 23న రాజుకు శిక్ష విధించగా, ఆ తీర్పును సవాలు చేస్తూ అతడు జిల్లా కోర్టులో అప్పీల్ చేశాడు. తుది వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి , క్రింది కోర్టు తీర్పును సమర్థిస్తూ రాజుకు రెండేళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు అని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ రీ.కృష్ణ గారు తెలిపారు.

## నిస్వార్థ సేవకు, నిరంతర పోరాటానికి ప్రతీక పద్మశ్రీ

**◆మందకృష్ణ మాదిగ**

**◆పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సన్మానించిన టిపిసిసి నేత పెర్క శ్యాం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు, నిరంతర పోరాటానికి ప్రతీక అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యాం అన్నారు. ఇటీవల అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అందుకున్న సంఘ సంస్కర్త, మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళ వారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం, దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని, పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి, త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగకు మాత్రమే కాదని, దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి మూడు రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:




డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి 3 రోజుల జైలు శిక్ష పడిరది. రామగుండం ట్రాఫిక్ సిఐ బీ.రాజేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 9 మందిని గోదావరిఖని సెకండ్ అడి షనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు మంగళవారం హాజరు పరచగా మొత్తం 16వేల రూపాయల జరిమానా విధించారు. రెండవ సారి పట్టుబడిన ఒకరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో అతన్ని కరీంనగర్ జైలుకు తరలించారు.

## నేరాలు-దారుణాలు

## మాజీ ఎంపీటీసీ పురుగుల మందు ఆత్మహత్యయత్నం

**◗ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**

తంగళ్ళపల్లి ప్రభాత వార్త:





తంగళ్లపల్లి మండలం అంకుశాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కరికబోయిన కుంటయ్య(50)అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నా చావుకు కు కారణం గంగా క్రిష్ణరెడ్డి 9390074691.10 లక్షల భూమి కబ్జా చేసినాడు.కబ్జా చేసిన వ్యక్తి,అదే ఫోటో వెనకాల రాసి కుంటయ్య మంగళ వారం అర్ధ రాత్రి 12.45 స్టేటస్ పెట్టి, వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేశాడు.స్టేటస్ చూసిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పోలీసు స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. లొకేషన్ ట్రేస్ చేసి ఘటన స్థలానికి చేరుకొని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న కుంటయ్య ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. లిక్కిడి గంగ కృష్ణారెడ్డి కబ్జా చేసినాడు. మల్యాల నాగరాజు మాదిగ వీళ్ళిద్దరూ నన్ను చాలా ఇబ్బందిలు పెట్టినారు.గంగా కృష్ణారెడ్డి మా ఇంటి మీదకి రెండుసార్లు కొట్టడానికి వచ్చినాడు.మళ్లీ ఊళ్లో కేసు పెట్టినాడు.టు ఇక్కడ ఫ్లాట్ లేదు,అక్కడ ప్లాటు లేదు నా బిడ్డ పెళ్లి చేయడానికి నా దగ్గర ఏమీ లేదు.వీరి మీద యాక్షన్ తీసుకొని నా కుటుంబానికి సాయం చేయగలరు.కేటీఆర్ జై తెలంగాణ" ఫోటో కవర్ పై కుంటయ్య రాశాడు.ప్లాట్ కబ్జా చేశారని పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన తిరిగి తనపై కేసులు నమోదు చేశారని బాధితుడి కుంటయ్య ఆరోపించారు.సివిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కుంటయ్య ను మెరుగైన చికిత్స కోసం ఎల్లారెడ్డి పేట అశ్విని ఆసుపత్రికి తరలించగా కుంటయ్య చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి కుంటయ్య మృతదేహాన్ని పోలీసులు తరలించారు.కుంటయ్యకు భార్య విజయ,భార్గవి,దీక్షి త అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.కుంటయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.బుధవారం జరిగే కుంటయ్య అంత్యక్రియలలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని నివాళులు అర్పించనున్నట్లు సమాచారం.

## అద్దె బిల్లు కోసం లంచం డిమాండ్

**◗అడ్డంగా దొరికిన అధికారులు**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



ప్రభుత్వ శాఖల్లో అవినీతి రాజ్యమేలుతుంది. అద్దె కారు డబ్బు చెల్లించేందుకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేసి అడ్డంగా అవినీతి నిరో ధక శాఖ అధి కారులకు పట్టుబడ్డారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం పంచాయతీరాజ్ ఉద్యోగుల అవినీతి బాగోతం ఎసిబి దాడులతో వెలుగు చూసింది. పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న ఏఈ సీనియర్ అసిస్టెంట్ అద్దె కారు బిల్లు చెల్లించేందుకు లంచం డిమాండ్ చేశారు. ఆరు నెలల అద్దె రావాల్సి ఉండగా బాధితుడు అధికారుల డిమాండ్‌కు తలొగ్గి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏ శరత్ సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాలు బాధితుల నుండి 8000 లంచంగా తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. అవినీతి అధికారులకు రసాయనిక పరీక్షలు నిర్వహించి లంచం తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. పట్టుబడిన నిందితులు ఇద్దరిని కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసిబి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు.

# పలు ప్రాంతాల్లో గుంతల పూడ్చివేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏమంటుంది మంగళవారం పలు వార్డులలో రోడ్డు భద్రతను, నీరు నిల్వకుండా నిరోధించడం, వీధులు, రోడ్లు, ప్రజా ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలు, గుంతలను గుర్తించి భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్థాలతో పూడ్చి వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా మీ ఇంటి చుట్టుపక్కల లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసు కోవా లన్నారు. ఇంటి నుంచి వచ్చే తడి, పొడి, హానికర చెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు తొందరగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును న్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న మెట్పల్లిలో ఎల్లమ్మ బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుపాకుల ప్రకాష్ గౌడ్, రాజేశం గౌడ్, పోతవేని శేఖర్ గౌడ్, చిన్న మెట్ పెల్లి గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, మోత్కూరి సురేష్, ఆకుల రాజు, కేడీసీసీ చైర్మన్ బండి భూమయ్య, పదాల మారుతి గౌడ్, మరి పెల్లి ప్రతాప్, మరి పెల్లి విజయ్ గౌడ్, గడ్డం ఎస్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్, బండి ఆనందం గడ్డం నరేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత

**నకిరేకల్, జూన్ 17, ప్రభాతవార్త** అంగన్వాడీ కేంద్రాలను చిన్న పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం అమ్మమాట అంగన్వాడీ బాట , అక్షరాభ్యాసం అనే కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం1 వ కేంద్రం 9 వ వార్డు గల అంగన్వాడీ కేంద్రంలో తేదీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయబడుతుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిడిపిఒ అస్రా అంజుమ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు చేపడుతున్నటువంటి అంగన్వాడీ పిల్లలకు విద్యాభ్యాసం, పౌష్టికాహారం అందజేయటం గురించి మరియు పిల్లలకు కావలసినటువంటి ఆటవస్తుల, వాటి వినియోగం గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఆఫీసర్ అస్రా అంజుమ్, సూప ర్వైజర్ జి.సునీత, అక్షిత, ఎన్జీవో రూస్బీ, స్థానిక అంగన్వాడీ టీచర్ కనుకుంట్ల సుజాత, కొండా సుజాత, ధనమ్మ, అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా జడ్జి సి. రత్న పద్మావతిని కలసిన కోరుట్ల బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా జడ్జి సి. రత్న పద్మావతి కోరుట్ల బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించినారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పెద్దగుండు వద్ద నూతనంగా నిర్మిస్తున్న కోరుట్ల కోర్టు శాశ్వత భవన నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించాలని జిల్లా జడ్జి ని ఆహ్వానించామని, త్వరలోనే కోర్ట్ భవన నిర్మాణ పనుల పరిశీలనకు వస్తానని హామీ ఇచ్చారు. కోర్టు స్టాఫ్ కొరత, కోర్టు హాల్లో న్యాయవాదులకు కావలసిన సౌకర్యాలు ఇతర సమస్యల గురించి రిప్రెసెంటేషన్ ఇవ్వగా గౌరవ జిల్లా జడ్జి గారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ..కడకుంట్ల సదాశివరాజులు పాల్గొన్నారు.

# రెండున్నరేళ్ళు దాటితే పిల్లలను అంగన్ వాడి బడికి పంపాలి

కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి

**కోరుట్ల, ప్రభాతవార్త:** రెండున్నరేళ్ళ నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్ వాడి



స్కూల్ కు పంపించాలని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని బాలాజీ రోడ్ అంగన్ వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడీలో అందించే ఆటపాటలతో కూడిన విద్య ప్రాముఖ్యత, వారి పోషకస్థితిని అంచనా వేయడం, రోజు వారిగా టైమ్ ప్రకారం, విద్యాబోధన చేస్తున్నామని పేర్కొన్నారు. మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అభివృద్ధి, బ్లాక్స్ పజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య బోధన అందిస్తున్నామని అన్నారు. అంగన్ వాడిలో చేరిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ ఇమ్రాన, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై చెత్తా చెదారం పట్టించుకోని అధికారులు

నేషనల్ హైవే జీఎంఆర్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 17** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నేషనల్ హైవే 65వ జాతీయ రహదారి పక్కన గత రెండు నెలలుగా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసనతో కంపు కొడుతుంది, గ్రామపంచాయతీ సిబ్బంది, నేషనల్ హైవే జీఎంఆర్ సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, దీనిపై మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చినా కూడా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు చెప్తున్నారు, వర్షాకాలం రావడంతో ఈగలు దోమలతో దుర్వాసన వెదజల్లుతుంది,రోడ్డు వెంబడి నడవాలంటే ప్రజలు భయపడుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి చెత్తకుప్పను శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు వీరిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## కోరుట్ల వార్త

# భూ సమస్య ల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం 2025 లో భాగంగా మంగళవారం మండలంలోని పోరుమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో రైతుల నుండి భూ సమస్యల నిమిత్తం 66 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.మునిందర్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఆర్ ఐ లు ప్రవీణ్, రమేష్, సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, తాజా మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు..

# నూతన ఎమ్మార్వో ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ఇటీవలే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో కృష్ణ చైతన్య ను మండల బిఆరెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, మాజీ ఎంపిటిసి గోపాల్, రాజనర్సయ్య, ముత్తయ్య లు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో చనిపోయిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని మెట్పల్లి రోడ్డులో గణపతి విగ్రహాలు తయారు చేసే చేసే అలవాల వినోద్ విద్యుత్ షాక్ తో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఇటీవల జరిగిన కరెంటు షాక్ తో వినాయక విగ్రహాలు తయారు చేసే అల్వాల వినోద్ చనిపోవడం చాలా బాధాకరమన్నారు. వినోద్ భార్య శైలజని, పిల్లల్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొని వినోద్ భార్యకి ప్రభుత్వం తరఫున ఏదైనా చిన్న ఉద్యోగం ఇచ్చి లేదా వెంటనే 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహదేవ్, ఎండి రఫీ యుద్దీన్, బాల మారుతి, గంగులు, శ్రీనివాస్ ,వీరబత్తిని తదితరులు పాల్గొన్నారు



# పిట్ నెస్ లేదా..బస్సు సీజ్..

- పిట్ నెస్ లేకుండా నడిపితే కేసులు
- జిల్లాలో 484 స్కూలు బస్సులు
- స్కూల్ బస్సు నడపాలంటే 5 సంవత్సరాలు అనుభవం తప్పనిసరి
- 60 సంవత్సరాలు దాటిన వారు బస్సులు నడిపితే కేసులు
- బస్సులలో సామర్థ్యానికి మించి విద్యార్థులు ఎక్కితే బస్సులు సీజ్
- కాలం చెల్లిన బస్సులో నడిపితే కఠిన చర్యలు
- ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రతి పాఠశాలలో మోలిక వసలతోపాటు , విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి యాజమాన్యాలు సిద్ధమైనవి.అందులో భాగంగానే ప్రతి పాఠశాలలో స్కూల్ బస్సులు ఉండడంతో వాటిని ప్రతి సంవత్సరం ప్రభుత్వ నిబంధన ప్రకారం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఫిట్నెస్ చేయించుకొని ధ్రువపత్రాలు పొందాల్సి ఉంటుంది. కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల ,కోరుట్ల, మెట్పల్లి ,రాయికల్, ధర్మపురి, ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లాలో ప్రైమర్ నుండి హైస్కూల్ వరకు 276 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. కాగా జిల్లాలో ఆయా పాఠశాలల కు సంబంధించిన 484 ప్రైవేట్ బస్సులు ఉండగా , ఆయా మండలాల పాఠశా ల యజమాన్యాలు చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కు తీసుకురావడానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం బస్సులను రవాణా శాఖ ఆధ్వర్యంలో ఫిట్నెస్ చేయించుకొని ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకుంటారు. నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులు నడిపే డ్రైవరు ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, అంతేకాకుండా 60 సంవత్సరాల వయసు దాటిన డ్రైవర్లు బస్సులు నడపవద్దు. స్కూల్ బస్సులో విద్యార్థులను సామర్థ్యానికి మించి ఎక్కించుకొని పాఠశాలలకు గాని ఇంటికి గాని తరలిస్తే నిబంధన ప్రకారం రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేసి బస్సులను సీజ్ చేస్తారు. అంతేకాకుండా 15 సంవత్సరాలు దాటి కాలం చెల్లిన బస్సులు నడపవద్దు ఒకవేళ నడిపినట్లు తనిఖీలలో రుజువైతే స్కూలుపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది. పాఠశాలల స్కూలు బస్సులు ప్రభుత్వ నిబంధన ప్రకారం డ్రైవర్ లు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండగా బస్సులో ఉండే అటెండర్ విద్యార్థులను జాగ్రత్తగా దించడం ఎక్కించడంతోపాటు ఇంటి నుండి స్కూలుకు స్కూలు నుండి ఇంటికి జాగ్రత్తగా తీసుకుపోవాల్సి ఉంటుంది .అంతేకాకుండా పేరెంట్స్ ఫోన్ నెంబరు అటెండర్ దగ్గర మాత్రమే ఉండాలి ఎట్టి పరిస్థితుల్లో డ్రైవర్ వద్ద నిబంధన ప్రకారం ఉండకూడదు అవసరమైన ప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు గాని పాఠశాలల యజమాన్యం గాని బస్సులో ఉండే అటెండర్ కు మాత్రమే ఫోన్ చేసి విద్యార్థుల సమాచారం తెలుసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిబంధనలు ప్రతి ప్రవేటు పాఠశాలలు పాటించాల్సి ఉంటుంది కానీ కొన్ని పాఠశాలలో ప్రభుత్వం నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు జరగడంతో పాటు విద్యార్థులు అనేక అసౌకర్యాలకు గురవడంతోపాటు కొన్ని ప్రాంతాలలతో మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి.గతంలో జిల్లాలో పలు ప్రైవేట్ పాఠశాలలు యజమాన్యాలు నిబంధనలను వ్యతిరేకంగా పాఠశాల లు నిర్వహించడంతోపాటు ప్రైవేటు బస్సు లు కొనుగోలు చేసి ఫిట్నెస్ లేకుండానే నడపడం విద్యార్థులను బస్సులలో అధిక మొత్తంలో ఎక్కించుకొని తరలించడం కాలం చెల్లిన బస్సులు నడపడం డ్రైవర్లు 60 సంవత్సరాలు దాటిన వారితో బస్సులు నడపడం, అంతేకాకుండా కొందరు డ్రైవర్లు మద్యం సేవించి కూడా బస్సులు నడపడం, తదితర కారణాలతో జిల్లాలో ప్రమాదాలు జరగడం బస్సులు బోల్తాపడడం విద్యార్థులకు గాయాలు కావడం అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. 2025 ,2026 సంవత్సరంలో ప్రైవేటు స్కూళ్లలో నిబంధన ప్రకారం నిర్వహించాలని అంతే కాకుండా తరగతి గదులలో ఎక్కువ మందిని కూర్చోబెట్టి విద్యను బోధించడం సరికాదని నిబంధన ప్రకారం బస్సుల లో విద్యార్థులను సామర్థం ఉన్నంతవరకే తరలించాలని అనుభవం ఉన్న డ్రైవర్ల తో బస్సులు నడపాలని కాలం చెల్లిన బస్సులు నడపవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు......ఫిట్ నెస్ లేకుండా నడిపితే సీజ్ చేస్తాం..బస్సులలో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కిస్తే కేసులు నమోదు..ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేస్తాం బద్రు నాయక్ జిల్లా రవాణా శాఖ అధికారి జగిత్యాల జిల్లా.. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల లో ప్రతి బస్సును తప్పనిసరిగా ఫిట్నెస్ చేయించుకోవాలని సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోవద్దని కాలం చెల్లిన బస్సులు నడపవద్దని పేర్కొన్నారుజిల్లాలో 484 ప్రైవేట్ స్కూళ్ల సంబంధించిన బస్సులు ఉన్నాయని ఇప్పటివరకు సుమారు 90 శాతం వరకు ఫిట్నెస్ చేయించుకున్నారని మిగతా బస్సులు త్వరలోనే ఫిట్నెస్ చేయించుకోవాలని పేర్కొన్నారు.ఫిట్ నెస్ ఉంటేనే బస్సులను రోడ్లపై తిప్పాలని లేనట్లయితే వాటిని సిజ్ చేస్తామని పేర్కొన్నారు15 ఏళ్ళు దాటినా బస్సులకు ఫిట్ నెస్ నిరకరిస్తున్నామని, రోడ్డుపై నడప వద్దని ఒకవేళ నడిపినట్లు తెలిస్తే సీజ్ చేసి పాఠశాలల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారుప్రతి స్కూల్ బస్సుల్లో అటెండర్ తప్పనిసరని పేర్కొన్నారు. స్కూల్ బస్సులు రుట్లలోకి వెళ్తే డ్రైవర్ కేవలం డ్రైవింగ్ మాత్రమే చేయాలనీ పేరెంట్స్ కు స్కూల్, ఏమైనా ఉంటే స్కూల్ యాజమాన్యానికి సమాచారం బస్సు అటెండరే మాట్లాడాలని, పిల్లల విషయంలో బాధ్యత అటెండర్దేనని ఈన ఇబ్బందుల్లో తప్పనిసరిగా పాఠశాల యజమాన్యాలు పాటించాలని పేర్కొన్నారుడ్రైవర్లు ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని,అనారోగ్యంగా ఉన్న బస్సులు నడపవద్దని వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని,ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్ ప్రతి స్కూల్ బస్సులో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు బస్సులలో ఉండాలని పేర్కొన్నారు డ్రైవర్ల వయస్సు 60 ఏళ్ల లోపు ఉండి, హెవీ వాహన లైసెన్స్ కలిగి ఐదు సంవత్సరం అనుభవం కలిగిన డ్రైవర్లే స్కూల్ బస్సులు నడపాలని పేర్కొన్నారుపిల్లలు బస్సు ఎక్కేప్పుడు ఫుట్ బోర్డుకు హ్యాండ్ రేయిలింగ్ ఉండాలని అవసరం అనుకుంటే అటెండర్ మహిళా అయి ఉండాలని పేర్కొన్నారుజిల్లాలో 276 స్కూళ్లలో పేరెంట్స్ కమిటీ లు ఏర్పాటు చేసి తగు సూచనలు జాగ్రత్తలు తెలపడం జరుగుతుందని పేర్కొన్నారు.పైన తెలిపిన బంధనాలు అతిక్రమించిన జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలు, బస్సులు సీజ్ చేయడం కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో మంగళవారం

రోజున రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సును జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల నుంచి అభిప్రాయా లను సేకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కార మార్గం చూపుతున్నట్లు తెలిపారు ఇరు వర్గాల మధ్య వివాదాలకు తోడు ఒకే సర్వేనెంబర్ ఉండి పట్టా ప్రభుత్వ భూమిగా మారితే సాగు భూములు రైతులకు పట్టా కాకపోవడం వంటి రైతుల భూ సమస్యల ఫిర్యాదును దశలవారిగా సమస్యలకు నూతన భూభారతి చట్టం పరిష్కార మార్గం చూపుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవలని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్ ఐ భూమయ్య గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్ మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## ప్రభుత్వ పథకాలు గడప గడపకు తీసుకెళ్లాలి

- బూత్ లెవల్ లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి
- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జి సుగుణ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకు తీసుకెళ్లి ప్రచారాలు చేయాలనిరానున్న రోజుల్లో మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశాల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా శాఖ సమీక్ష సమావేశానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మహిళా కాంగ్రెస్ పనితీరును అడిగి తెలుసుకొని, నివేదికను పరిశీలించారు.ఈ సందర్భంగా సుగుణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం తో పాటుగా, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జీ సుగుణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుమలత, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభరాణి,గోపి మాధవి, అల్లాల సరిత,సరళ, పిప్పరి అనిత,మమత, సిరికొండ పద్మ, అచ్చ లావణ్య,చిట్ల లత సులోచన, మ్యాదరి లక్ష్మి, కొండ్రా విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వృద్ధుల వైద్యసేవలకు మంత్రికి వినతి

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి దామోదర రాజ నర్సింహకు వినతిపత్రం అందించామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ,ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వయోధికులకి ప్రత్యేక చికిత్స వార్డులు ఏర్పాటు చేసి ఉచిత వైద్యసేవలు అందించాలని,ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్,సర్జరీ, నేత్ర,చెవి,ముక్కు, దంత,గొంతు,మానసిక,నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా ఉచిత వైద్య చికిత్సలు అందించాలని మంత్రిని కోరామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,రాష్ట్ర ,జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి

- ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరం
- కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి

**జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి తన వంతుగా కృషి చేస్తానని,పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో మంగళవారం మెటుపల్లి మండల,పట్టణ వాసులకు సంబంధించిన సీఎం సహాయనిది చెక్కులను కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని,ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేద మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిదని పేర్కొన్నారు.పట్టణ,మండలానికి సంబంధించిన రూ.14 లక్షల 4 వేల రూపాయల విలువ గల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని,అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని,ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జువ్వాడి తెలిపారు.అలాగే గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావని,ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన తన వద్దకు నేరుగా వచ్చి సమస్య చెప్పుకుంటే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మెట్పల్లి పట్టణ,మండల,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, నాయకులు జాజాల రాజగోపాల్,పల్లి శేఖర్ గౌడ్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ లో బిజెపి నూతన మండల కార్యవర్గ ఎన్నికల సమావేశంలో



పాల్గొన్న రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్ బిజెపి పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్ అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన మండల కార్యవర్గ నియామక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎన్నికకు బిజెపి బలం పెరుగుతుందని ప్రస్తుతం కాంగ్రెస్కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదిగిందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని దిశ నిర్దేశం చేశారు. అనంతరం బిజెపి నూతన మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా గుయ్య మల్లేష్ గుండంపల్లి, లవంగ శివకుమార్ మల్లాపూర్, వాకిటి తిరుపతిరెడ్డి ముత్యంపేట్, గుండు భూమా గౌడ్ ఓబులాపూర్, ప్రధాన కార్యదర్శిగా దేశెట్టి కిరణ్ రాఘవ్పేట్ ,సర్కిల్ నరసయ్య కుస్తాపూర్, కొత్తూరి కాంతయ్య చారి కాంతయ్య చారి న్యూ దామరస్ ,పెల్లి ఆకుల సతీష్ వేంపల్లి, బీజేవైఎం మండల అధ్యక్షుడుగా పందిరి నాగరాజు వాల్గొండ, ఓబిసి మీర్చా మండల అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, కొత్తదామ్ రాసిపెల్లి ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు గూగులవత్ రాజేందర్ వేంపల్లి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా మారంపల్లి తిరుపతి సాతారం, మహిళా మోర్చా మండల అధ్యక్షులుగా గడ్డం శాంతమ్మ మల్లాపూర్, ఎస్టి మండల అధ్యక్షులుగా ఇన్చార్జిగా వెంకటేష్ యాదవ్ రేగుంట, అంజి రాజు చిట్టాపూర్ చిట్టాపూర్ లతో నలుగురు కార్యదర్శిలు 20 మంది కార్యవర్గ సభ్యులను నియామకం చేసినట్లు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్షి ్మ బూత్ అధ్యక్షా శక్తి కేంద్రాల ఇన్చార్జి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుల గంగవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని చౌలమాద్ది గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులను ట్రస్ట్ చైర్మన్ తుల రాజేందర్ కుమార్ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి,ఐసీడీఎస్ సూపర్వైజర్ షమ్మీ సుల్తాన,ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్,నాయకులు వాసాల వినయ్,సుద్దాల శ్రీను,ఉపాధ్యాయ బృందం మరిగడ్డ పురుషోత్తం,నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మంది రంలో మంగళ వారం అంత ర్జాతీయ కరాటే దినోత్సవ వేడు కలు జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కరాటే విన్యాసాలు చేసి, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెటుపల్లి, ఇబ్రహీంపట్నం ఎంఈఓ లు మేకల చంద్రశేఖర్,బండారి మధు లు హాజ రవగా..వీరి చేతుల మీదుగా కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరికీ మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ ప్రధానం అందజేశారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో మహిళ లపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో తమని తాము కాపాడుకోవడానికి ప్రతి ఒక్క విద్యార్థిని ,విద్యార్థులకు తల్లిదండ్రులు చిన్ననాటి నుండే కరాటే శిక్షణ ఇప్పించాలని సూచించారు.ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్ అవినాష్ ,శివాని, రోహిత్ ,రోషన్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలం పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ తోగిటి మోహన్ అన్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో పట్టణంలో 25వ వార్డులో తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్తపై మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు మార్కెట్ వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్ కాకుండా జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్లాలని,ఇంటి నుండి వెలువడే చెత్తను డ్రైనేజీ లలో గాని, రోడ్లపై గాని పరవేయకుండా మున్సిపల్ ఆటోకు అంది ఇవ్వాలని సూచించారు.మెట్పల్లి పట్టణంలో చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల దృశ్య ఇంట్లో ఉండే కుండీలలో కూలర్లలో నీరు నిలవకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చెత్త నిర్వహణ పట్ల అవగాహన పెరిగిందని,ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెత్తను వేరుచేసి మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,టిఎంసి సోమిడి శివ, అనిల్,ఎండినిజాం, నరేష్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేదలకు వరంగా మారాయని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని వర్షకొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులకు మంగళవారం జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వెను వెంటనే ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని 30 మంది లబ్ధిదారులకు 10 37 500 విలువ గల చెక్కులను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రభుత్వ పనితీరుని గుర్తించాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డ ప్రతి ఒక్కరికి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరింగ్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, కంతి మోహన్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్ పార్కులో మరిన్ని వస్త్ర ఉత్పత్తులు ఆర్డర్స్ ఇవ్వాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

సిరిసిల్ల టెక్సటైల్స్ పార్కులో మరిన్ని ప్రభుత్వ వస్త్ర ఉత్పత్తులు ఆర్డర్స్ ఇవ్వాలని యజమానులు కోరారు. సిరిసిల్ల సమీపంలోని టెక్స్టైల్స్ పార్క్ యజమానులతో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టెక్స్టైల్స్ పార్క్ యజమానులు తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని వస్త్రం ఉత్పత్తి ఆర్డర్లు ముందస్తుగా ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ ను కోరారు. వివిధ శాఖలకు అవసరమైన ఆర్డర్స్ అందజేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశములో చేనేత జౌళి



శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు, , టెక్స్టైల్స్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి

- గడువులోగా మొదటి చీర అందించాలి
- రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి
- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడుతూ . ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని వారానికి ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర



పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక ంచారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాలకు స్పెషల్ టూర్

- సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల డిపో నుండి ఈనెల 27వ తేదీన ఆషాడ మాస సందర్భంగా డీలక్స్ బస్సులో ప్రముఖ దేవాలయాల దర్శనం కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ప్రకాశరావు తెలిపారు. సిరిసిల్ల నుండి మానసా దేవి దేవాలయం కొమురవెల్లి. కొండ పోచమ్మ,యాదాద్రి. స్వర్ణగిరి దేవ స్థానాల దైవదర్శనం సిరిసిల్ల డిపో ఆధ్వర్యంలో సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. బస్సు సిరిసిల్ల నుండి శుక్రవారం సాయంత్రం బయలుదేరి స్వర్ణ గిరి చేరుకుంటుంది. తిరిగి తెల్లవారి యాదాద్రి, కొము రవెల్లి, కొండపోచమ్మ, మానసా దేవి ఆలయం లను దర్శించుకుని సిరి సిల్లకు శనివారం సాయంత్రం చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు . ప్రయాణికుడికి 670 రూపాయలు టికెట్ ధర ఉంటుందన్నారు. భక్తులు 35 మంది బృందంగా వస్తే వారికి బస్సు కేటాయిస్తామన్నారు. మీరు ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనుటకు గాను ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగల నీ 9063403971, 7382850616, 6304171291 తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా మండల శాఖ ఏర్పాటు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల మహిళ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి మంగళవారం తెలిపారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టరు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మహిళ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీతా రావు,జిల్లా అధ్యక్షురాలు కాముని వనితలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గజ్జల కరుణ,కార్యదర్శులుగా తడకపెల్లి జ్యోతి, బోయిని పద్మ, ఉపాధ్యక్షులుగా కీసరి సుజాత ఎంపికయ్యారు.గ్రామ కమిటీలలో శ్యామల మంజుల, జేరిపోతుల కళ్యాణి,కోడిశెల పద్మ,జంగిటి మమత,గజ్జల సీత,తడకపెల్లి అనూష ను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు సునీత రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలన్నారు.

# సిరిసిల్ల వార్త



## వెటర్నరీ అధికారులచే పరీక్షలు చేసిన మటన్ విక్రయించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త:



ముస్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం లో గ్రామంలోని మటన్ షాప్ యజమానులతో పంచాయతీ కార్యదర్శి మోతే రమేష్ మటన్ షాపుల సమావేశం ఏర్పాటు చేసి కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి అని మరియు మేకలు గొర్రెలను సంబంధిత వెటర్నరీ అధికారులచే ధృవీకరణ చేసిన తర్వాతనే అమ్మాలని తెలిపారు మరియు రోడ్డుపైన కాకుండా సెటర్ల లోనే మటన్ అమ్మవలనని మరియు షాప్ ముందు పరిశుభ్రత పాటించాలని, నిబంధనలు పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలం లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీచైతన్య పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు లేవని పేర్కొన్నారు. సరైన పత్రాలు,అనుమతి లేకున్నా అడ్మిషన్ లు చేసుకొని తరగతులు నడిపిస్తున్న మండల అధికారి పట్టించుకోవడం లేదన్నారు. అలాగే బస్సులకు సరైన పత్రాలు లేకున్నా నడుపుతున్నారని ఆరోపించారు. మండల ప్రజలను మోసం చేస్తున్నప్పటికి మండల,జిల్లా విద్యాధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు ఉండటం బాధాకరమన్నారు. అంతే కాకుండా అర్హతలు లేని ఉపాధ్యాయులచే తరగతులు నడిపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్ లు, పుస్తకాలు,ఇతర సామాగ్రి అధిక రేటుకు అమ్ముతున్న కూడా వాటి పై అధికారులు చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిం చారు.మండలములో ఉన్న అన్ని ప్రయివేటు పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభమైతే చాలు దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న అధికారులు మాత్రం తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలు చేస్తామని నాగరాజు హెచ్చరించారు.

## ధరణికి ప్రత్యామ్నాయం భూ భారతి చట్టం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

ధరణి కంటే మెరుగైన ప్రత్యామ్నాయం భూ భారతి అని స్థానిక తహసీల్దార్ ఫారూక్ పేర్కొన్నారు.మండలములోని ఓబులాపూర్, వెంకట్రావు పల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఓబులా పూర్ లో 91,వెంకట్రావు పల్లెలో 25 మంది రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యలు లేని భూ వ్యవస్థ నిర్మించడానికి చట్టం ఉపయోగమన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసి ల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ సంతోష్ కుమార్, శశికుమార్,సీనియర్ అసి స్టెంట్ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వస్త్రపరిశ్రమ సొసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలి

- ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ కు ప్రభుత్వ ప్రణాళిక
- ప్రతి సొసైటీ జూన్ చివరి నాటికి కనీసం 50శాతం చీరల ఉత్పత్తి పూర్తి చేయాలి
- ప్రతిరోజు రెండు మూడు షిఫ్టుల్లో పవర్ లూమ్స్ లలో పని జరగాలి
- వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:**



వస్త్రపరిశ్రమ సొసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, చీరల ఉత్పత్తి ఆర్డర్ సకాలంలో పూర్తి చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్,ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలతో కలిసి మ్యాక్స్ సంఘాల సభ్యులు,ఆసాములతో చీరలు ఉత్పత్తి పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్దేశిత గడువు లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్ ద్వారా వస్త్ర పరిశ్రమ కార్మికులకు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని, మిగిలిన4 నెలలు కూడా ఉపాధి లభించే విధంగా ప్రభుత్వం తరపున ఇతర శాఖల నుంచి కూడా పెద్ద ఎత్తున ఆర్డర్లు నేత కార్మికులకు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. చేనేతజౌళి,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాల సభ్యులకు 2 చీరలు పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని అన్నారు.మొదటి చీర పంపిణీ చేసేందుకు సిరిసిల్లలోని 131 మ్యాక్స్ సొసైటీ పరిధిలోని 16 వేల 424 పవర్ లూమ్స్ కు 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ జనవరి,మార్చి నెలలో 2 దశలలో అందించిందని అన్నారు.మొదటి దశ 2 కోట్ల 12 లక్షల మీటర్ల చీరలు ఉత్పత్తి ఆర్డర్ కు ఇప్పటి వరకు సిరిసిల్ల చేనేత సొసైటీ నుంచి 50 లక్షల 55 వేల మీటర్ల ఉత్పత్తి పూర్తి చేశామని అన్నారు.ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.చీరల ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంబంధిత మ్యాక్స్ సంఘాల సభ్యులకు సూచించారు.45 రోజుల గడువు లో 3.5 కోట్ల మీటర్ల చీర ఉత్పత్తి చేయాలని,ప్రతి సొసైటీ పరిధిలో ఉన్న పవర్ రూమ్స్ పూర్తి స్థాయిలో చీరల ఉత్పత్తి చేయాలని, రోజూ ఉదయం,రాత్రి షిఫ్టుల్లో పని చేయాలని అన్నారు. పవర్ లూమ్స్ లలో కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. సిరిసిల్ల వస్త్రపరిశ్రమలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పాత బకాయిలను దాదాపు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేశామని, ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని శాఖల నుంచి బట్ట ఉత్పత్తి ఆర్డర్లు చేనేత సొసైటీలకు వస్తుందని, స్కూల్ , అంగన్ వాడి ఏక రూప దుస్తులు ఆర్డర్ అందించామని, రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ నుంచి కూడా మరోఆర్డర్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ప్రభుత్వం అందించే ఆర్డర్ చాలా పెద్దదని, దాదాపు సంవత్సరానికి 9కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని అన్నారు.సొసైటీలు చీర ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో ఆర్డర్ పూర్తి చేయాలనిఅన్నారు.ప్రతి సొసైటి కు కేటాయించిన లక్ష్యంలో కనీసం 50 శాతం జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత సొసైటీ ఆర్డర్ రద్దు చేసి 50 శాతం పూర్తి చేసిన సొసైటీలకు ఆర్డర్ అందిస్తామని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్ లన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తు న్నామని తెలిపారు. కార్మికులకు ప్రతి వారం 4 వేల నుంచి 5 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తిచేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం సొసైటీల వారీగా చీరల ఉత్పత్తి పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేసి వారి నుండి ఖచ్చితమైన ఆర్డర్ వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా టెక్స్టైల్స్ పార్క్ యజమానులు తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని వస్త్రం ఉత్పత్తి ఆర్డర్లు ముందస్తుగా ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ ను కోరారు.వివిధ శాఖలకు అవసరమైన ఆర్డర్స్ అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్,సిరిసిల్ల మార్కెట్కమిటీ చైర్ పర్సన్ స్వరూప,చేనేత జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు,ఏడీరాఘవరావు,వివిధ మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు యజమానులు ఆసాములు, టెక్స్టైల్స్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఓనర్లతో పీహెచ్సీలో పరిశుభ్రత

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మానేరు ఒడ్డున గ్రామాలలో నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా 7 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. మంగళవారం ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పట్టుబడ్డ ఒక్కొక్క ట్రాక్టర్ కి రు. 8 వేల రూపాయలు జరిమానా విధిస్తూ, కమ్యూనిటీ యాక్టివిటీస్ ప్రకారం మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వచ్ఛభారత్ లో భాగంగా పట్టుబడ్డ ఏడుగురు ఇసుక ట్రాక్టర్ ఓనర్లు తో ఉదయం నుండి సాయంత్రం వరకు పరిశుభ్రంగా చేయించినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపారు. మండలంలో అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు గట్టు తిరుపతి గౌడ్ ఆర్థిక సహాయం

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన లింబాద్రి అనే కాంగ్రెస్ కార్యకర్తకు మంగళవారం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి, ఈ సమాచారాన్ని తెలుసుకున్న గట్టు తిరుపతి గౌడ్ బాధితునికి ఆర్థిక సహాయం అందజేసి ఉదార స్వభావాన్ని చాటుకున్నాడు దీనితో బాధితుడు కట్టు తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి దళిత సంఘాల నేత

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం రాష్ట్ర ప్రభుత్వం బడుగు వర్గాల ప్రజలకు అమలు చేస్తుందని, ఆ దిశగానే ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ సీజన్కు ముందే రైతు భరోసా నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిజమైన రైతుల పక్షపాతి అని దళిత సంఘాల నాయకుడు, మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి అన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తూ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, దళితబంధు లాంటి పథకాలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతుందని రామస్వామి అన్నారు. మంగళవారం తనలాంటి చిన్నకారు రైతుకు ఎకరాన ఆరువేల చొప్పున బ్యాంకు ఖాతాలో జమకావడం కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగుచేస్తున్న అన్ని ఎకరాల భూములకు ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సొమ్ములు విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. రైతుల కష్టసుఖాలను అర్ధం చేసుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా దళిత నేత రామస్వామి కృతజ్ఞత తెలిపారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్లనే సీజనల్ వ్యాధులకు స్వస్తి పలుకవచ్చునని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అమృత న్యూరో ఆసుపత్రి వైద్యులు మంగళవారం మడిపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ రాజేందర్ కందికొండ, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం మాట్లాడుతూ వ్యాధులు సోకిన తర్వాత వైద్యానికి వచ్చే కంటే వ్యాధుల నివారణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా వైద్య పరీక్షలు చేసుకోవడం వల్ల వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించడం వల్ల ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్లను నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాలవికాస కో ఆర్డినేటర్ ఆసియా, అమృత న్యూరో హాస్పిటల్ మేనేజ్మెంట్ కిరణ్, పిఆర్ఓ శ్రీకాంత్, సిబ్బంది పూజ, సుప్రతిక, శ్రావణి, రాజు, అన్వేష్, మడిపల్లి గ్రామ పంచాయితి కార్యదర్శి అంజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో ఆసుపత్రిలో బోర్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కొరత నివారణ కోసం ఎంపి బండి సంజయ్ కుమార్ నిధుల నుండి బోర్ వెల్ పనులకు మంగళవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆసుపత్రిలో నీటి కొరత వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం హుజురాబాద్ కు చెందిన బిజెపి నాయకులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తన నిధుల నుండి బోర్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు తూర్పాటి రాజు, అంకతి వాసు, గంగిశెట్టి రాజు, శశి, సారయ్య, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వేగురుపల్లి, లింగాపూర్ గ్రామాలలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టాన్ని అమలు చేసిందన్నారు. వేగురుపల్లి లో 170, లింగాపూర్ లో 73 మంది రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాహ సిల్దార్ సమ్మయ్య, ఆర్ఐలు రాములు, ప్రీతి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులు కౌలు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పంటకు చెల్లించాల్సిన 6000 రూపాయలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందకుంటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతులతో పాటు కౌలు రైతులకు, భూమి లేని కూలీలకు తక్షణం రైతు భరోసా కింద యాసంగి వర్షాకాలం సీజన్ కు కలిపి 12,000 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయాలని రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:





అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని పెద్దంపేట, లక్ష్మీ మ్రపూర్, ఆరేపల్లి,మల్యాల,మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు.మిర్జాంపేట గ్రామం 13 లక్షల రూపాయలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుభరోసా ఈవర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుంది అన్నారు. ఇప్పటికే రెండుఎకరాల వరకు ప్రభుత్వం అంద జేసింది అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా తోపాటు,రెండులక్షల రైతురుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుంది అన్నారు. రైతుకు లాభం చేసిన ప్రభుత్వం 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరిగిందన్నారు.నేను నియోజకవర్గంలో పాద యాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరిధాన్యం అందించడం జరిగింది అన్నారు.నియోజకవర్గంలో అక్కడక్కడ చెరువుల లో ఇటుకబట్టీల యజమానులు ప్రస్తుతం బట్టీల కు మట్టిని ప్రభుత్వానికి లారీకి రూపాయలు 2700 జిల్లాకలెక్టర్ ధర నిర్ణయిస్తే ఆధర ప్రకార మేబట్టి యజమానులు మట్టిని తీసుకపోతున్నారు అన్నారు.మట్టి తీసుకపోవడంలో నేను ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరైనా నిరూపిస్తే దానికి సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయం లోని దేవుని సాక్షి గా చెప్తున్నా అన్నారు.మట్టి తీసుకపో యే యజమానులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇటుక తక్కువ ధరకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,సింగిల్ విండోచైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య వంగల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, మునీర్, తుల మనోహర్‌రావు, శివకృష్ణ, బంగారి రమేష్, మా దాసు సతీష్,ఎండీ సజ్జు,సబ్బానీ రాజమల్లు, రానవేణి శ్రీనివాస్,లీదీ ఇబ్రహీం,మండల నాయ కులు, ఆయాగ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనతోనే గ్రామాల్లో అభివృద్ధి : బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

బీజేపీ పరిపాలన తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లో 11 ఏళ్ల పరిపాలనలో భాగంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో నేదునూర్ గ్రామంలో మంగళవారం సంకల్పసభ కార్యక్ర మం ఏర్పాటు చేసారు.ముఖ్య అతిధిగా హాజరైన కరుణాకర్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధుల తోనే గ్రామపంచాయతీలల్లో అభివృద్ధి జరుగు తుందని తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ఇచ్చినటు వంటి హామీలతో ప్రజలకు ఎటువంటి లాభం జరగటం లేదని ఆరోపించారు.ఇండ్ల మంజూరు




లో,రేషన్ కార్డు మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని అన్నారు.ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికి గత ప్రభుత్వం తో పాటుగా ఇప్పటి ప్రభుత్వం సహకారం అంది వ్వడం లేదని ఆరోపించారు.గ్రామం లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతీ ఒక్కరు భాద్యతాయితంగా ఒక చెట్టు నాటి కాపాడాలని కోరారు.రేణికుంట నుండి వచ్చునూర్ మీదుగా ఆర్‌టిసి బస్ నడిపించి నాలుగైదు గ్రామాల ప్రజలకు బస్ సౌకర్యం కలిగించాలని స్థానిక బీజేపీ నాయకులు కోరెపు లక్ష్మణ్, కరివేద లక్ష్మరెడ్డి,వర్ణ దేవేందర్ రెడ్డిల అభ్యర్థన మేరకు కేంద్రమంత్రి బండి సంజయ్ కు విన్నవించాలని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ని కోరారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,జిల్లా,మండల పదాధికారులు, వివిధ గ్రామా ల బూత్ కార్యకర్తలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ విద్యార్థినికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొ నడం ద్వారా సంతృప్తితోపాటు పలు విషయాలపట్ల పూర్తిగా అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిష్ఠాత్మక గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపా దించుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కళల పరిరక్షణ ముఖ్యంగా ప్రాచీన కాలంనాటి వైభవాన్ని,కట్టడాలను గురించి తెలుసుకోవాలని చెప్పారు. కళలలో పాల్గొనడం ఆనందం కల్గుతుందని,ఒత్తిడి నుండి విముక్తి కలగ డంతో పాటు పనిపట్ల శ్రద్ధ వహించడంతో విజయం వరిస్తుందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పాల్గొనేందుకు నిధులు కేటాయించి ఉత్సాహాన్ని నింపాలని కోరారు.నేడు చాలా మంది పలు కార్యకలాపాల నుండి ఎదురయ్యే ఒత్తిడిని అదిగమించడానికి సాంస్కృ తిక కార్యక్రమాలలో పాల్గొనాలని వారు సూచిస్తు ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధానిలోని ఎల్.బి.స్టేడియంలో నిర్వహించినటువంటి గిన్నీస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ పాఠశాలకు చెందినటువంటి బుక్క దీత్య,5వ తరగతి,హైద్రాబాద్లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సుమారు 2400 మందికి పైగా కళాకారులతో కలిసి పాల్గొని ప్రతిష్ఠాత్మక గిన్నీస బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కైవసం చేసుకోవడం చాలా చారిత్రాత్మక విజయమని అన్నారు.చిన్నారి ఇతరులకు ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అత్యుత్తమ విజయ సాధించిన విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా డాక్టర్ అశ్విని తానాజీ వాకడె మంగళవారం బాధ్య తలు స్వీకరించారు.అడిషనల్ కలెక్టర్ కు జిల్లా రెవెన్యూ అధి కారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ పూలమొక్కతో స్వాగతం పలికారు. అనంతరం అడిష నల్ కలెక్టర్ తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ను పలువురు జిల్లా స్థాయి అధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శ్రీపంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవము

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు.ఆలయ వార్షికోత్స వం సందర్భంగా వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకం , హోమ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.వార్షికోత్స వ మహోత్స వ వేడుక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని ,తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు

ఎస్సై సందెబోయిన శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



ప్రభుత్వ అనుమతులు లేకుండా చిగురుమామిడి మండలం లో ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షి ంచేది లేదని ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ విలేకరుల సమావేశం లో తెలిపారు. వీరు మాట్లాడుతూ సోమవారం రోజున కరీంనగర్ ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ తీర్పు ప్రకారం ఇసుక అక్రమ రవాణా చేసిన రామంచ గ్రామానికి చెందిన ఐదుగురు బల్ల మధు, బురికి ప్రభాకర్,పల్లం నర్సయ్య, పైస అజయ్, అంబిగల్ల వీరమ్మ లకు ఒక్కొక్కరికి 8 వేల రూపాయల చొప్పున ఫైన్ తో బాటు శిక్ష కింద చిగురుమామిడి ప్రభుత్వ హైస్కూల్లో స్వచ్ఛభారత్ చేయించి ఒక్కొక్కరితో రెండు మెక్కలు చొప్పున నాటిపించమని ఆర్డర్ వేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ అయిదుగురు చిగురు మామిడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో స్వచ్ఛభారత్ చేయించి ఒక్కొక్కరు రెండు మొక్కలు ఎస్సై చిగురుమామిడి వారి ఆధ్వర్యంలో నాటించినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయాని, పట్టుబడిన వారు ఎవరైనా ఉపేక్షి ంచేది లేదని ఎస్సై సందేబోయిన శ్రీనివాస్ అంటున్నారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఎల్ఎండి కాలనీ అంగన్వాడి కేంద్రం లో డీ డబ్ల్యూ ఓ సరస్వతి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జాన్సీ హాజరై మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి వివరంగా తెలిపారు. 35 సంవత్సరముల పిల్లలందరూ అంగన్వాడీలో నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు ఇంతకుముందు కన్నా ఆకర్షణీయంగా ఉన్నాయని కొత్త సిలబస్ రూపొందించామని బాల్యం అనేది ఆటపాటలతో స్వేచ్ఛాయుత వాతావరణం లో అభివృద్ధి చెందుతుందని దీనికి పునాది అంగన్వాడి కేంద్రాలని అన్నారు అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు శిక్షణ పొంది ఉన్నారని తెలిపారు అనంతరం నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీ డి పి ఓ. శ్రీమతి, యం ఈ ఓ శ్రీనివాస్ సూపెర్వైజర్ ఇస్రాత్, అంగన్వాడి టీచర్లు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ ఏఎన్ఎం ఆశాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు .

## ఉచిత పశు వైద్య శిబిరం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో మంగళవారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటి ధర్మపురి చైర్ పర్సన్ శ్రీమతి చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో సారంగాపూర్ వెటర్నరీ డిపార్టుమెంటు వారి సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించబడినది. ఈ శిబిరములో దాదాపు 200 పశువులకు (ఆవులు, బర్లు, మేకలు, గోర్లు, కోళ్ళు) చికిత్స చేసినట్టు తెలిపారు. పశు వైద్య శిబిరంలో భాగంగా పశువులకు చూడి (గర్భనిర్ధారణ) పరీక్షలు,కట్టు నిల్వకపోవడం సమస్య లకు,గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స ,కట్టుకు రాని పెయ్య లకు పరీక్షలు,వివిధ రకాల వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు అందజేయడంతో పాటురైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ చేసినట్టు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏనుగు జోగి రెడ్డి తెలిపారు. మండల పశువైద్య అధికారి. డా . జనగాం సునీల్ , పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు ,ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత,అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించడంతోపాటు ఆనరోగ్య సమస్యలు కలిగిన పశువులను పరీక్షి ంచి ఉచితముగా మందులు పంపిణి చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు ఏనుగు జోగిరెడ్డి ,రామడుగు రవి , గంధం రాజయ్య ,రఫీయొద్దీన్ మరియు వెటర్నరీ సిబ్బంది మరియు తాళ్ళ ధర్మారం పంచాయతీ కార్యదర్శి ఆదిత్య మాజీ పి.ఎ.సి.ఎస్ కొల్వాయి చైర్మన్ నవీన్ రావు , మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ నారాపాక రమ రమేష్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్ గారు, మాజి మండల యూత్ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి , మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు , మాజీ ఎంపీటీసీ బర్ల లక్షి ్మ నారాయణ , మార్కెట్ కమిటి ఇంచార్జి కార్యదర్శి జి.వెంకట నర్సయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 24వ వార్డు మాజీ కౌన్సిలర్ గుర్రం రాము గారి తల్లి గుర్రం లలిత అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నిర్వహించారు. గత సంవత్సరం మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా స్ప్రే, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నీటి నిలువలపై మూతలు పెట్టడం, నీటి గుంటలలో ఆయిల్ బాల్ వేయడం లాంటి చర్యలతో మలేరియా డెంగు వ్యాధులపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లాలో ఏ గ్రామంలోనైనా మలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే లార్వాలను తొలగించడం, యాంటి లార్వా స్ప్రేచేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని, కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు సూచించారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ లార్వాస్ప్రే టీనోపాస్, మలేరియా చికిత్స మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లీపూర్‌కు కంప్యూటర్ వితరణ

రాయికల్ ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ నందు 2004లో రిటైర్ అయిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దివంగత కాసం మురళి గారి జ్ఞాపకార్థం వారి పుట్టినరోజు అయిన నేడు వారి కుమారుడు కాసం శ్రీనివాస్ గారు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ గారి ఆధ్వర్యంలో కంప్యూటర్ వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహంగా ఉండడానికి, డిజిటల్ ఇండియాలో భాగంగా వారు విద్య నేర్చుకోవడానికి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడంలో సహాయకారిగా కంప్యూటర్, ప్రింటర్ అందించడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచిగా చదివి ఉన్నత స్థానంలోకి రావాలని, మాలాగా భవిష్యత్తు రోజులలో ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించేటట్టుగా మీరు కూడా నిలవాలని ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పారడైజ్ అధ్యక్షులు గణేష్ గారు మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీటీసీ మోర విజయలక్షి ్మ వెంకటేష్ గారు కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ గారు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ సెక్రెటరీ చంద్రమోహన్ గారు, కమలాకర్ గారు, కంప్యూటర్ దాత కాసం శ్రీనివాస్ గారు పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ గారు, రవికుమార్ గారు తదితరులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సెర్ప్ ఎపిడికి ఘనంగా వీడ్కోలు పలికిన సెర్ప్ సిబ్బంది

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లో సెర్ప్ అదనపు ప్రాజెక్టు సంచాలకులు చరణ్ దాస్ నిర్మల్ జిల్లా కి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా గ్రామీణ భివృద్ధి కార్యాలయం లో జిల్లా డి అర్ డి ఓ రఘువరణ్ ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా పి. డి. రఘువరణ్ మాట్లాడుతూ జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలు, మహిళా శక్తి కార్యక్రమాలు,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నర్వహణలో సెర్ప్ సిబ్బందినీ సమన్యయం చేసుకుంటూ జిల్లా ని ప్రగతి పదంలో తీసుకెళ్లడంలో చరణ్ దాస్ ది ముఖ్యమైన పాత్ర అని కొనియాడారు.నూత్ననగా బదిలీపై జిల్లా కు వచ్చిన ఎపిడి సునీతా మాట్లాడుతూ జిల్లా లో పీడీ గారి మార్గానిర్దేశత్వంలో సెర్ప్ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేస్తానని అనడం జరిగింది.బదిలీపై వెళ్తున్న ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు జగిత్యాల జిల్లా లో ఉన్న కాలం లో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,పిడి సహకారం, సెర్ప్ సిబ్బంది సహకారం తో తన వంతుగా విధులు నిర్భహించడం జరిగ్నిదని, ఇట్టి విధి నిర్భహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది.ఈ సందర్భంగా చరణ్ దాస్ కి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సునీతా గారి సిబ్బంది స్వాగతం పలకడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో డిపిఎంల యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, భారతి, మల్లేశం, మాణిక్ రెడ్డి,వనజ, జిల్లా ఎపియం ల యూనియన్ అధ్యక్షులు కోల. చక్రవర్తి, కార్యదర్శి పి.నరహరి, కోశాధికారి వై. రమాదేవి, సీ. సీ ల యూనియన్ కార్యదర్శి రత్నకర్, కోశాధికారి రవీందర్, యం. ఎస్. సీ. సి. ల జిల్లా అధ్యక్షురాలు మరియా, నాయకులు వి. గంగాధర్,ఏ. శంకర్,సమత, రమేష్,సత్యం ఇంకా పలువురు యూనియన్ నాయకులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు

## జింక్ రోగ నిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది

ముత్తారం, ప్రభాతవార్త.



జింక్ శరీరానికి అవసరమైన ఓ పోషకమని, ఇది రోగ నిరోధక శక్తిని మెరుగు పరుస్తుందని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల దృష్ట్యా డయేరియా ప్రబలే అవకాశం ఉన్నందున ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఇందులో అతి సారం ద్వారా కొల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను ఈ ఓఆర్ఎస్ ద్వారా తిరిగి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడినా గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మాల్యాల మల్లేశం గౌడ్ సాయంత్రం ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుండి జరిపడి తీవ్ర గాయాలయ్యాయి,మల్లేశం కుటంబ పోషణ నిమిత్తం వృత్తి పనైనా తాటి చెట్లను ఎక్కి జీవనోపాధి పొందుతూ ఉంటున్న తరుణంలో రోజులగానే సాయంత్రం తాటి చెట్టు ఎక్కతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి చుట్టూ ఉన్నవారు గమనించి మల్లేశం ను ఆసుపత్రికి తరలించారు.

## అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి పాట కార్యక్రమం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్యాల ప్రాజెక్టు ఏసిడిపిఓ అరవింద హాజరయ్యారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో మెదడు అభివృద్ధి 90 శాతం వేగంగా జరుగుతుందని కాబట్టి అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని పౌష్టికాహారంతో పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నూతన విద్య విధానంలో భాగంగా ప్రణాళికతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. అంగన్వాడి టీచర్లు తయారు చేసిన వస్తువులు ఉపయోగిస్తూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ పిల్లలను ప్రాథమిక విద్యపై అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. హిమ్మత్ రావుపేట తాజా మాజీ సర్పంచ్ కృష్ణారావు మాట్లాడుతూ పోషకాహారం అందించబడుతుందని పిల్లలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల పిల్లలను అభివృద్ధి కుంటూ పడకుండా ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి నెల పిల్లల విడుదల పర్యవేక్షణ చేయడంలో పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించడం జరుగుతుందని అంగన్వాడిలో లభించే పోషకాహారాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని సూచించారు. కొడిమ్యాల సెక్టార్ సూపర్వైజర్ ఉమ, చైల్డ్ మ్యారేజ్ కోఆర్డినేటర్ లహరి, గ్రామ కార్యదర్శి భార్గవి, రామ్ సాగర్ ఎంఎల్ హెచ్ పి నవనీత అంగన్వాడి టీచర్లు రాజమణి, సుశీల, పుష్ప, మోనిక, కనకమ్మ, ఏఎన్ఎం రాజశ్రీ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటీవ్ బాడీ సభ్యులతో ఎస్ఓటూజిఎం సమావేశం

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిఐఆర్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ బాడీ సభ్యులతో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓ టూజిఎం గోపాల్‌సింగ్ మాట్లాడుతూ ఆర్జీ1లో అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్‌లో నూతనంగా వచ్చిన ఉద్యోగులతో సభ్యత్వం చేపట్టాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫ్యామిలీ డే వేడుకలు జరగడం వలన అధికారులు, ఉద్యోగులు ఒక కుటుంబ సభ్యుల వలే కలిసే అవకాశం ఉంటుందని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించడం జరగలేదని, కానీ ఔత్సాహికులను ప్రోత్సహించి భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్లబ్ మెంబర్ షిప్ కోసం ఉద్యోగులలో అవగాహన కల్పించాలని, త్వరలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకుందామని, ఉద్యోగులు అందరూ కలిసి ఆనందంగా సిఈఆర్ క్లబ్ ఫ్యామిలీ డే త్వరలో ఘనంగా నిర్వహిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, డిప్యూటీ పర్సనల్ అధికారి వేణు, సీనియర్ పిఓ హనుమంతరావు, సిఐఆర్ క్లబ్ సెక్రటరీ రఫీక్, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, స్పోర్ట్ సూపర్వైజర్ రమేష్, రంగు శ్రీను, ఇజిగిరి రాజు, క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎఫ్‌సిఐ ఎక్స్ రోడ్డులో ఆటో డ్రైవర్స్‌కు అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),ప్రభాతవార్త:



షీ టీం ఇన్‌చార్జ్, ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ ఎక్స్ రోడ్డులోని ఆటో డ్రైవర్స్‌కి అవగాహన సదస్సును నిర్వహించారు. షీ టీం మెంబర్ స్నేహలత మహిళలభద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాల్లో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ మోసాలు, లోన్‌యాప్స్ గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీటీమ్ సభ్యులు మోనిక,సురేష్ పాల్గొన్నారు.

## ముందస్తుగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని,ప్రభాతవార్త:



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్‌లలో ముందస్తుగా సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జిఎం కార్యాలయం ఉద్యోగులు, అధికారులతో సాముహిక యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో ఒక్క గంట సమయం యోగాకు కేటాయిస్తే ఎలాంటి జబ్బులు దరిచేరవని, యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని, యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తున్నదని, దీనిని అందరూ ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ఆర్జీ1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్‌లలో ఉద్యోగులచే సాముహిక యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, సిఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జిఎం ఆఫీస్ ఇన్‌చార్జ్ రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఓ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, జిఎం ఆఫీస్ సిబ్బంది, యోగ శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి బదిలీ సహజం

బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఉద్యోగికి బదిలీ సహజమని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు.సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహించి జైపూర్ పవర్ ప్లాంట్ కు బదిలీపై వెళ్తున్న ఎం.నర్సింహారావు, డిజిఎం పర్సనల్‌గా విధులు నిర్వహించి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళుతున్న ఎస్.అనిల్ కుమార్‌ని ఏరియా జిఎం బి.వెంకటయ్య, ఇతర ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన చోట కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి సంస్థకు, వ్యక్తిగతంగా మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షి ం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, వకీలుపల్లి ఏజెంట్ ఎ.నెహ్రూ,ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధి కారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం ఐఇ మురళీ కృష్ణ, డిజిఎం స్టోర్స్ సుజన్‌మెహ్రా, డిజిఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందో పాధ్యాయ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ జనార్ధన, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత,షావెల్స్ సెక్షన్ ఇన్‌చార్జ్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఏరియా వర్క్ షాప్ ఇన్‌చార్జ్ సతీష్ చక్రవర్తి, సిస్టం ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన కార్పొరేట్ జిఎంలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాను కార్పొరేట్ జిఎం ఎంపి టి.శ్రీనివాస రావు, కార్పొరేట్ జిఎం హెచ్ఆర్‌డి టి.వెంకటరామిరెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం బి.వెంకటయ్య, ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఈ ఆర్థిక సంవత్సరం ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు తదితర విషయాలను చర్చించారు. మొదటిసారిగా ఏరియాకు వచ్చిన కార్పొరేట్ జిఎంలను ఏరియా జిఎం బి.వెంకటయ్య, అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం ఐఇ మురళీ కృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం నిమ్ ఎస్‌డిఎం హుస్సైనీ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన మండల కన్వీనర్‌గా గడ్డం శ్యాం కుమార్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్యాం కుమార్ ను కేటీఆర్ సేన ఓదెల మండల సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా గడ్డం శ్యాం కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నాకు ఓదెల మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ కు అలాగే రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు నిలదీస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తుందని తెలిపారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం యువకుల రక్తదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అకాల మరణం పొందిన స్నేహితుడి జ్ఞాపకార్థం యువకులు రక్తదానం చేశారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన కనుకుల సుజిత్ అనే యువకుడు కొద్దికాలం క్రితం మరణించాడు. దీంతో సుజిత్ స్నేహితులు కొంత మంది సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సుజిత్ జన్మదినం కావడంతో ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి తమ స్నేహాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. రక్తదానం చేసిన యువకుల్లో తాడిశెట్టి శ్రీకాంత్, కొండ రేవంత్, కోట సాయితేజ, కొమ్ము శ్రవణ్ కుమార్, కుర్మ శివశంకర్, ఐల రవి, సట్లపెల్లి శివ, రాజిరెడ్డి, తరుణ్, చిదురల ప్రశాంత్, కొమ్ము తిరుపతి తదితరులు ఉన్నారు. అనంతరం స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో భోజనం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన యువకులను బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి నరేష్ అభినందించారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

హాకింపేట, ఆదిలాబాద్, కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలల్లో 20252026 విద్యా సంవత్సరానికి 4వ తరగతిలో ప్రవేశాల కొరకు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య, అంతర్గాం విద్యాధికారి ఏకాంబరం, పాలకుర్తి మండల విద్యాధికారి విమల తెలియజేశారు. పాలకుర్తి, అంతర్గాం మండలాల ఎంపిక పోటీలు ఈనెల 19వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జ్యోతి నగర్ ఎన్టిపిసిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే వారు ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలని, అలాగే ఈనెల 20వ తేదీన రామగుండం మండల స్థాయి ఎంపిక పోటీలకు హాజరయ్యేవారు ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలియజేశారు. మరింత సమాచారం కొరకు మండల విద్యాధికారులను, పీడీలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు ఐల విజయ్ కుమార్, కనుకుంట్ల లక్ష్మణ్, టి. శోభారాణి, జి.మాధవి సోమశేఖర్, జావిద్, సయ్యద్ ఖాజాబీ, రమ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

మల్యాల, ప్రభాతవార్త



రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మల్యాల మండల కేంద్రంలో స్థానిక సోనియా గాంధీ గుడి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతు పక్షాన నిలబడుతుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు, సన్న వడ్లకు 500 బోనస్ , అందించడంతోపాటు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, కంచర్ల లక్ష్మణాచారి, నేరెళ్ళ సతీష్ రెడ్డి, అగంతం వంశీధర్ ,దిండు ప్రవీణ్, ఇమామ్, మరి లక్ష్మణ్ కోరపు వెంకటేష్, కిషన్ రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కలకుంట్ల జలంధర్ మల్లేశం, ముద్దా మల్లేశం, గుర్రం వెంకన్న, నరేష్ ,బండి రవి, మహిపాల్ రావు ,రామగిరి మురళి శంషుద్దీన్ ,బుచ్చిరెడ్డి శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్యాల, ప్రభాతవార్త



వర్షాకాలం సీజన్లో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు, మంగళవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా రికార్డులను పరిశీలించారు, గ్రామాల్లో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించడంతోపాటు ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పిడుతులను గుర్తించి రక్త పరీక్షలు జరిపి మందులు అందజేయాలని అన్నారు, కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు సమయోద్దీన్ శ్రీనివాస్ డిపిఒ రవీందర్ వైద్యాధికారులు మోనిక మలేరియా అధికారి సత్యనారాయణ, భూమేశ్వర్ రమేష్ శ్రీధర్ శ్రీనివాస్ మురళి శ్యామ్, సాదిక్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాసం

**గంగాధర,ప్రభాత వార్త.**.గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం లోఅమ్మమాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేపించడం జరిగింది. రెండున్నర సంవత్సరాలనుండి ఐదు సంవత్సరాల పిల్లలను ప్రీస్కూల్ కు అంగన్వాడీలో చేర్పించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ రేణుక. హైస్కూల్ హెచ్ యం. శశికాంతరెడ్డి.ప్రైమరీ స్కూల్ హెచ్ యం. కృష్ణవేణి.రిటైర్డ్ టీచర్ శుభాకర్. జయంతి ఆశావర్కర్ లావణ్య, భారతి,స్వర్ణకుమారి, అంగన్వాడీ టీచర్స్ పద్మ,ఎల్లమ్మ, లక్ష్మి ృ.ఉదయశ్రీ,తల్లులు పిల్లలు పాల్గొన్నారు



## 19న మండల స్థాయిలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండలం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట,కరీంనగర్,ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో చేరుటకై 20252026 విద్యా సంవత్సరం నకు గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక నిమిత్తం ఈ నెల 19వ తేదిన బోయినిపల్లి మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇట్టి ఎంపిక పరీక్షలు పి. డి (పి. ఈ.టి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న విద్యార్థులను సంబంధిత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోటి పరీక్షలకు సన్నద్ధం చేసి పంపుటకు కోరినారు. మండలం లోని అన్ని ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీ పరీక్షలకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీ పాఠశాలలో చదువుతున్న ఆశక్తి గల పిల్లలను సిద్ధం చేసి పంపించాలని కోరారు.ఈ పరీక్షలలో పాల్గొనే వారు తేదీ 01.09.2016 నుండి 31.08.2017 ( 8 నుండి 9 సం.లు)మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని జిల్లా స్థాయికి పంపిస్తామని తెలిపారు.

## చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి ఇవ్వాలని పూజలు

మల్లాపూర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వారాల నర్సింగం



**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలం చొప్పదండి శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతూ బోయిన్ పల్లి మండలం లోని మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వారాల నర్సింగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తల సమక్షంలో పూజలు నిర్వహించారు. అధికారంలోకి రాకముందు గత పది సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిరంతరం ప్రజల కోసం ప్రజల మనిషిగా పనిచేసిన మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో సమస్య ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉండి నిరంతరం పనిచేసే ప్రజలకు ఎంతో గాను మేలు చేశారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రజా సమస్యలకు నిరంతరం కొట్లాడి రాష్ట్రంలో నియోజకవర్గంలో అధికారంలోకి రావడానికి కృషి చేసిన మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐల శివరం, మల్లాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దైద రవీందర్ పుట్టినరోజు వేడుకలు

వార్కెట్ పల్లి, ప్రభాతవార్త జూన్ 17

కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ కార్యదర్శి దైద రవీందర్ పుట్టినరోజున నిరుపేదల ఆకలి నిలయం మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 292 రోజున భిక్షాటన,నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.ప్రజల మధ్య నిత్యం ఉండి సమాజ సేవ చేసేటటువంటి వ్యక్తి దైద రవీందర్. తను మాట్లాడుతూ ఈ సంస్థ ను ఎన్నో రోజులుగా చూస్తున్న ప్రతిరోజు 100మందికి ఉచిత భోజనంని అందించటం చాలా గొప్ప విషయం, భగవంతుని రూపం ఎంతో నీష్ట నిబద్ధత కలిగినవ్యక్తి దైద నాగరాజు. ఈ సంస్థ కు నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీపతి గణేష్, గుంటూరి ఈశ్వర్ రావ్, అభి, సిద్దూ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పై అవగాహన

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పూర్వ ప్రాథమిక పాఠశాల పట్ల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు, చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు రెగ్యులర్గా పంపించాలని సూచించారు, ఈ సందర్భంగా కేంద్రానికి సక్రమంగా తన చిన్నారులను పంపిస్తున్న తల్లికి సన్మానం చేశారు, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ృ. సుజాత, వేణు అలేఖ్య, తేజస్విని పాల్గొన్నారు

## మండలంలో 8488 మంది రైతులకు 5 కోట్ల70 లక్షల రైతు భరోసా నిధుల విడుదల

కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులకు ఈనెల 20 వరకు అవకాశం

మల్యాల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో మంగళవారం నాటికి 8488 మంది రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా రూ 5 కోట్ల 70 లక్షల 63793 నిధులు రైతుల బ్యాంకు అకౌంట్ల లో వేయడం జరిగిందని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, ఇందులో మల్యాల వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని 2363 మంది రైతులకు రూ,ఒక కోటి 63 లక్షల 86188, మానాల క్లస్టర్ లో 23 06 మంది రైతులకు గాను రూ, ఒక కోటి 44 లక్షల 21578, నూక పల్లి క్లస్టర్ పరిధిలో 2333 మంది రైతులకు రూ, ఒక కోటి 55 లక్షల 81392, తాటిపల్లి క్లస్టర్ పరిధిలో 1486 మంది రైతులకు రూ, ఒక కోటి 6 లక్షల 74635 రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు, కొత్తగా పాస్ బుక్ పొందిన వారికి ఈనెల 20 వరకు ఛాన్స్ కాగా ఈనెల 5 వరకు భూమాత ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకుని పాస్ బుక్ ఆన్లైన్ లో కలిగే లేదా పాస్బుక్ పొందిన రైతులు పెట్టుబడి సాయం పొందుటకు ఈనెల 20 లోగా తమ పట్టా భూమి పాస్ బుక్ లేదా ఆన్లైన్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారికి లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని ఏఓ చంద్రదీపక్ కోరారు

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి : సిపిఎం డిమాండ్

చిట్యాల, జూన్ 17,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో నక్సలైట్ లను ఏరివేస్తామనే కారణంగా జరిపే మారణహోమంను వెంటనే ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మి ృనారాయణ, జిట్ట స్వామి, కోనేటి రాములు, మాదరబోయన వెంకన్న, రూపని ఇద్దయ్య, చంద్రమౌళి, చిరబోయిన లింగయ్య, మేడి నర్సింహా తదితరులు ఉన్నారు.



## మల్యాలలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి జూన్ 17 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన నగరం వర్షిత్ (9) అనే బాలుడు అనారోగ్యంతో 20 రోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబానికి దుబాయ్ గ్రూపు, సౌదీ గ్రూపు, మల్యాల గ్రామస్తులు అండగా నిలిచారు, వర్షిత్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని దుబాయ్ గ్రూపు వారు 15000 రూపాయలు, సౌదీ గ్రూపు వారు 3000 రూపాయలు, మల్యాల గ్రామస్తులు 9100 రూపాయలు 25 కిలోల బియ్యం ను వర్షిత్ తండ్రి తిరుపతికి మంగళవారం అందజేశారు, చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ చేతుల మీదుగా మొత్తం 27,100 రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో బండపల్లి దేవయ్య, రొండి కిషన్, మాదం బాబు,కొడగంటి గంగాధర్, గట్టు లక్ష్మీ నారాయణ, లోకో జు సతీష్, పాటి సుధాకర్, నగరం శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

● చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి జూన్ 17 ప్రభాతవార్త:



అసాంఘిక కార్యక్రమాలకు గ్రామస్తులు దూరంగా ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి మీకోసం పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు ప్రజల దూరంగా ఉండాలన్నారు, మైనర్ డ్రైవింగ్, ఆన్లైన్ మోసాలు, బ్యాంకుల పేర్లు చెప్పి వచ్చే ఓటీపీ వంటి సంబంధిత సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు, గ్రామంలో నూతన వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు, గ్రామంలో దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 100 ఫోన్ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహరేన్ లో తొమ్మిది మంది అరెస్టు

◗ సహాయం కోసం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన కుటుంబం సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బహరేన్ లోని అల్ మోయ్యాద్ కంపెనిలో డ్రైవర్లు గా పని చేస్తున్న తొమ్మిది మంది తెలంగాణ వాసులను ఇందనం దుర్వినియోగం కేసులో ఇటీవల అరెస్టు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన డ్రైవర్ బొమ్మిడి సుదర్శన్ తో పాటు మరో ఎనిమిది మంది ఈకేసులో ఈనెల 4న అరెస్ట్ అయ్యారని, వారికి న్యాయ సహాయం అందించాలని ఆయన కుమారుడు నితిన్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని ప్రవాసీ ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. ఎన్నారై అడ్వయిజరీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిల్ల రవి గౌడ్, నంగి దేవేందర్ రెడ్డి తోపాటు బొజ్జ అమరేందర్ రెడ్డి లను కలిసిన నితిన్ తన తండ్రిని, మరో ఎనిమిది మందిని బహరేన్ జైలు నుంచి విడిపించాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ...

◗ బాసటగా నిలిచిన భరోసా

◗ విడతలవారీగా ఖాతాల్లో జమ

◗ కొత్త పట్టాలు పొందిన రైతులు దరఖాస్తులు చేసుకునేందుకు నేడు తుది గడువు

◗ సరిపడ కేటాయించని యూరియా

◗ రైతులకు తప్పని తిప్పలు

◗ ఊపందుకుంటున్న వానాకాలం వ్యవసాయ పనులు

పెద్దపల్లి, ప్రభాతవార్త :

మృగశిర కార్తె ప్రవేశించి వారం రోజులు గడిచింది. తొలకరి పలకరించింది. తేలికపాటి వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడింది. వానాకాలం వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. దుక్కులు దున్ని జీలుగ విత్తనాలు చల్లారు. మరో నెల రోజుల్లో నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెట్టుబడి అవసరం. రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఎకరానికి 6000 రూపాయలు ఈనెల 16న జమ చేసింది. ముందుగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పైకాన్ని ఖాతాల్లో జమ చేసింది. విడతల వారీగా పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వము, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో ప్రభుత్వము విడుదల చేసిన రైతు భరోసా పైకం రైతులకు బాసటగా నిలిచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రెండు ఎకరాలు కలిగిన రైతులకు రైతు భరోసా పైకం ఖాతాల్లో జమ అయ్యాయి. జిల్లాలో రెండు ఎకరాలు భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయం ఖాతాల్లో జమ చేశారు. ఆ తర్వాత ఐదు ఎకరాలు భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయనున్నారు. అదేవిధంగా ఈనెల 5 లోపు కొత్తగా వ్యవసాయ భూములకు పట్టాలు పొందిన రైతులకు రైతు భరోసా వర్తింపజేసేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. వీరంతా ఈనెల 18 లోపు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల గడువు పూర్తి అయిన తర్వాత విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనర్హులను గుర్తించి అర్హులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. జిల్లాలో రైతులు కొత్తగా పట్టాలు పొందారు. వీరి వివరాలను సీసీఎల్ఏ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు జాబితాలను పంపారు.

కొత్తగా పట్టాలు పొందిన వారికి కూడా రైతు భరోసా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బ్యాంకుల వివరాలు ఇవ్వని రైతులను గుర్తించి వారి నుంచి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. వివరాలు ఇవ్వకపోవడంతో రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ అధికారులు తప్పులు జరగకుండా పరిశీలించి రైతు భరోసా అందేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. రైతులకు విత్తనాలు, ఎరువులు సరిపడా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాకు యూరియా కేటాయింపులో కోత విధించడంతో రైతులకు ఈ వానాకాలం లో ఇబ్బందులు ఎదురుకానున్నాయి.

యూరియా వాడకాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే యూరియా కేటాయింపులు కోత విధించింది. డీలర్లకు కొత్త ఈపాస్ యంత్రాలను అందజేశారు. యూరియా కొనుగోలు చేసుకునే రైతులు తమ సెల్ ఫోన్ కు వచ్చిన ఓటీపీని డీలర్ కు చెప్పాలి. లేనిపక్షంలో వేలిముద్ర వేయడం ద్వారా యూరియా తదితర ఎరువులు కొనాల్సి ఉంటుంది. యూరియా పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాయితీతో అందిస్తున్నందున సక్రమంగా వినియోగం జరిగేలా కేంద్ర ప్రభుత్వము పకడ్బందీ చర్యలు చేపట్టింది. అంతేకాకుండా నీమ్ కోటెడ్ యూరియాను ప్రభుత్వము అందుబాటులోకి తెచ్చి వినియోగించేలా చర్యలు చేపట్టింది. అధికంగా యూరియా వాడడంతో రైతులు నష్టపోతున్నారు. అధిక యూరియా వాడకంతో జరిగిన నష్టాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

ఎకరానికి రెండు బస్తాలు యూరియా అవసరముండగా నాలుగు బస్తాల వరకు వాడుకొనడంతో పంట నష్టం జరుగుతుంది. యూరియా వాడకంలో పాటించాల్సిన మెలకువలను కూడా రైతులకు వివరిస్తున్నారు. కాంప్లెక్స్ చెరువుల్లో నత్రజని ఉన్నందున యూరియాను మరి ఎక్కువగా కలిపి వాడకూడదని శాస్త్రవేత్తలు అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము సరిపడా యూరియా జిల్లాకు కేటాయించాలని కోరుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించే యూరియాలో కోత విధించింది. వానాకాలం పంటల సాగు కార్యాచరణ వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించారు.

# వేములవాడ వార్త

## బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

◗ పార్టీ మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి జూన్ 17 ప్రభాత వార్త:



బిజెపి పార్టీతోనే, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చందుర్తిలో సంబరాలు జరిపారు, నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో కోట్లాది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద గృహాల నిర్మాణం ఇతరత్రాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు, నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలో అభివృద్ధిలో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హనుమయ్య వారి, పత్తిపాక శ్రీనివాస్, లోకాజీ సతీష్, మొత్కపల్లి రాజశేఖర్, బద్దం తిరుమల్ రెడ్డి, కమలకర్, బోరుగాయ తిరుపతి, కొక్కుల నరేష్ అయోధ్య పర్శరాములు, లింగపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదకొండు ఏండ్ల బీజేపీ పాలనపై ఇంటింటి ప్రచారం

◗ కర పత్రాలను అందేస్తున్న బిజెపి నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:

పదకొండు ఏండ్ల బీజేపీ పాలనలో భారత ప్రధాని నరేంద్ర మోడీ



ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బిజెపి మండల శాఖాధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖాధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపట్టిఅభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల కర పత్రాలను అందించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల కిశన్ రావు, మొగుళ్ల శ్రీహరి, బల్లం శ్రీధర్, గండి శ్రీనివాస్, వసంత్, నర్సయ్య, నితిన్, నరేష్,లింగయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలే

- ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పదేళ్ల పాలనపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:

గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను



ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్ఎల్ హెచ్ పి కే.నవ్య శ్రీ

రామగిరి ప్రభాతవార్త:



వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర డాక్టర్ నవ్య ప్రజలకు అవగాహన కల్పించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే డయేరియా నివారణ చర్యలలో భాగంగా ఐ డి సి ఎఫ్ సహకారంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకుఅతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ, చిన్నపిల్లల్లో ప్రప్రథమంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న వాళ్లలో వచ్చే విరోచనాలను అరికట్టడానికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ టాబ్లెట్లు ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధంగా తల్లిపాలు బలమైనవి వాటిని క్రమం తప్పకుండా కొనసాగించాలని, పిల్లలకి ఈ పౌష్టికాహారం అందించాలని, తినిపించే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు రాకుండా, పరిసరాలు పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ జి.సంతోష్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర ఎమ్ ఎల్ హెచ్ పీ కే.నవ్యశ్రీ, ఏఎన్ఎం శారద,స్వరూప,జి.సునీత తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం యువకుల రక్తదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అకాల మరణం పొందిన స్నేహితుడి జ్ఞాపకార్థం యువకులు రక్తదానం చేశారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన కనుకుల సుజిత్ అనే యువకుడు కొద్ది కాలం క్రితం మరణించాడు. దీంతో సుజిత్ స్నేహితులు కొంత మంది సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సుజిత్ జన్మదినం కావడంతో ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి తమ స్నేహాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. రక్తదానం చేసిన యువకుల్లో తాడిశెట్టి శ్రీకాంత్, కొండ రేవంత్, కోట సాయితేజ, కొమ్ము శ్రవణ్ కుమార్, కుర్మ శివశంకర్, ఐల రవి, సట్లపెల్లి శివ, రాజిరెడ్డి, తరుణ్, చిదురల ప్రశాంత్, కొమ్ము తిరుపతి తదితరులు ఉన్నారు. అనంతరం స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో భోజనం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన యువకులను బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి నరేష్ అభినందించారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన పెద్దపల్లి మైనారిటీ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని పెద్దపల్లికి చెందిన మైనారిటీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మంత్రిగా నియమితులైన వివేక్ వెంకటస్వామికి ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రవేశపెట్టే పథకాలను రాష్ట్రంలోని మైనార్టీలందరికీ అందేటట్టు చూడాలని, రాబోయే అన్ని సంక్షేమ పథకాలతో పాటు ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యకు ఆర్థిక సాధికారత అవసరమని దానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి డాక్టర్ వివేక్ సానుకూలంగా స్పందించి, మైనార్టీల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్, మీర్జా సాజిద్ బేగ్, మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం తగదు

-బిఆర్ఎస్ నేతలు ఆత్మ విమర్శన చేసుకోవాలి

-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఓదెల ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చెప్పారు కేటీఆర్ ను ఏసీబీ ప్రశ్నించడం చట్టపరమైన పనిగా గుర్తించాలని గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎన్ని కేసులు పెట్టినారో ఆత్మ విమర్శన చేసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రజాపాలనకు మద్దతు పలికారు రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగడంతో ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్, వెలువుల కిష్టస్వామి, కర్కా మోహన్ రెడ్డి, కర్రే లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, కర్కా భాస్కర్, అంబుల శంకర్, మకోటి లక్ష్మయ్య, గంట లక్ష్మయ్య, దేవుడి రాజిరెడ్డి, గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మంథని వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం

- మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం అని మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. రైతు భరోసా పథకంతో రైతుల ఎకౌంట్లో డబ్బులు పడడం చాలా సంతోషంగా ఉందని రైతు బిడ్డగా పేర్కొన్నారు కాంగ్రెస్ వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని రైతులందరికీ నిన్న నుండి అకౌంట్లో డబ్బులు వేస్తున్నారని అన్నారు బడ్జెట్లో దాదాపు 70 వేల కోట్లకు పైగా రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. రైతు భరోసా పథకంతో 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆమె అన్నారు వంట పెట్టుబడి కింద రైతుబంధు వేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం

మంథని ప్రభాతవార్త:



రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం అని కవి ఉపాధ్యాయునిగా ఆయన సమాజానికి అందించిన సేవలు ఆదర్శ ప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం మంథనిలోని వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అవినీతి అక్రమాలను ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్థంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. అనంతరం రామయ్య గుప్త కుమారుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టు నాగన్న తదితరులు ఘనంగా సన్మానించారు. విగ్రహం వద్ద కొండేల మారుతీ, రాజమౌళి గౌడ్, బోగోజు శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, రామడుగు మారుతీ, నరమళ్ల కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంశీ, రమేశ్, ఉపాధ్యక్షుడు కొమురవెల్లి సమ్మయ్య, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, సుదర్శన్, రావికంటి శ్రీనివాస్, గుండా శైలజ తదితరులు నివాళులు అర్పించి పూలమాలలు సమర్పించారు.

## దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్లో 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టడీ సర్టిఫికేట్, టిసి, ఆధార్ కార్డును స్కూల్లో సమర్పించి, త్వరగా చేరాలని, అడ్మిషన్లు పూర్తిగా ఫస్ట్ కం ఫస్ట్ సర్వే ఆధారంగా ఇవ్వబడుతాయని తెలిపారు.

## అంగన్వాడీ పాఠశాలలో అక్షరాభ్యాసం

**•బడిలో చేరిన పిల్లలకు నూతనోత్సాహం**

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట అంగన్వాడి పాఠశాలలో నూతనంగా బడిలో చేరిన చిన్నారులకు అంగన్వాడీ పాఠశాల ఉపాధ్యాయురాలు భూసారపు భూలక్ష్మి ్ర, పంచాయతీ కార్యదర్శి కుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులు అక్షరాలు దిద్ది బాగా చదువుకొని ఉన్నతమైన చదువులు చదివి ఉత్తమ ప్రతిభ కనబరచాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, అక్షి ంతలు వేసి దీవించి పెద్దమనిషి చాటుకున్నారు బడిలో చేరిన పిల్లలకు నూతనోత్సాహం కలిగించారు, విద్యార్థి తల్లిదండ్రులు ఆసక్తిగా అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని,ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటేష్ ఆశా వర్కర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా నిధులు విడుదల

**• మండల వ్యవసాయ అధికారి కే మహేష్**

ఎండపల్లి ప్రభాతవార్త:



రైతు భరోసా వానకాలం పంటకు రైతులకు పెట్టుబడి 2025 26 కు గాను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి ఆరు వేల చొప్పున వేయడం జరుగు తుంది. మండలంలో మంగళవారం నాటికి 8371 రైతులకి 5,16,40,347 రూపాయలు జమ చేయడం జరిగిందనీ, క్లస్టర్ల వారిగా గుళ్ళకోట క్లస్టర్ పరిధిలో 3261 రైతులకి 1,94,13,970 రూపాయలు, గొడిసెల్ పేట క్లస్టర్ పరిధిలో 1901 రైతులకి 1,35,93,201 రూపాయలు అలాగే కొత్తపేట క్లస్టర్ పరిధిలో 3209 రైతులకి 1,86,33,176 రూపాయలు రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది.అని మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**•దొరికిన బంగారు గొలుసును తిరిగి అప్పగింత**

ధర్మపురి, ప్రభాతవార్త:



తనకు దొరికిన బంగారు చైన్‌ను తిరిగి పోగొట్టుకున్న వ్యక్తికి అందించాలని ఉద్దేశంతో పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ధర్మపురికి చెందిన ఆటో డ్రైవర్ నాగురి నగేష్. నగేష్ కొన్ని సంవత్సరాల నుండి ఆటో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం గాంధీ విగ్రహం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా సుమారు ఒక తులం బరువు గల బంగారు గొలుసు దొరికింది. తనది కానిది తనకి ఎందుకని భావించి గొలుసును పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించాలనే ఉద్దేశంతో స్థానిక పోలీసులను సంప్రదించాడు. పోలీసుల విచారణలో బాధితుడి ధర్మపురికి చెందిన ఫోటో స్టూడియో నిర్వాహకుడు కిషన్ అని నిర్ధారించారు. తదుపరి సీఐ రాం నర్సింహారెడ్డి ఎస్సై ఉదయ్ కుమార్ తో కలిసి సదరు బాధితుడు కిషన్ కు గొలుసును అప్పగించారు. అలాగే నిజాయితీ చాటుకున్న నగేష్ ను శాలువాతో సన్మానించారు.

## మంత్రి వాకాటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్ 17 ప్రభాత్ వార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఇటీవల నూతనంగా పశుసంవర్ధక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకాటి శ్రీహరిని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు మంగళవారం హైదరాబాదులోని ఆయన చాంబర్లో కలుసుకున్నారు. మంత్రివర్గ విస్తరణలో తాజాగా మంత్రి పదవి పొందిన వాకాటి శ్రీహరిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి,ఇబ్రహీంనగర్ అంగన్వాడి సెక్టర్ పరిధిలోని నందిపల్లె, వెంగళాపూర్, లక్ష్మీ ్రపూర్ అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు జ్యోతి, జానకి ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా అడ్మిషన్ తీసుకున్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రీస్కూల్ ప్రాముఖ్యత అంగన్వాడి కేంద్రాల్లో అందించే సదుపాయాలు ఆటపాటల గురించి వర్క్ బుక్స్ గురించి తల్లు లకు వివరించారు. సూపర్వైజర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో టీచర్లు సరోజన, రజిత, ఏం స్వప్న, ఆయా లక్ష్మి ్ర, లక్ష్మీ ్రపూర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, రమేష్ పిల్లలు, గర్భవతులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎండపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

**•చిరునవ్వులు చిందించిన లబ్ధిదారులు**



ఎండపల్లి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో 28 మంది నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం ఎండపల్లి గ్రామ ప్రత్యేకాధికారి అధికారి, తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో నరేష్ కుమార్, ఎంపీఓ జక్కుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ బషీర్ లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు . లబ్ధిదారులు పాల్గొన్నారు

## కార్తిక్‌ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చేన్న కుమారస్వామి

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లికి చెందిన మంతెన కార్తీక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చేన్న కుమారస్వామి పరామర్శించారువీరి వెంటమండల ప్రధాన కార్యదర్శి వడ్డాపురం అశోక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంతెన స్వామి,ఉన్నారు




## విజేతగా నిలిచిన జట్టుకు బహుమతి ప్రధానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



అయితిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు పెగడపల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నంది మల్లారెడ్డి యువతని ప్రోత్సహిస్తూ తనవంతుగా బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి యువత మత్తు పదార్థాలకు ఇతర చెడు అలవాట్లకు బానిస కాకూడదని యువతని, క్రీడలను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బొమ్మగోని జితేందర్ గౌడ్,పలుమారు అంజయ్య, జిట్టవేణి గంగయ్య,పలుమారు మల్లయ్య, కున జలంధర్, జిట్టవేని రాజేశం, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**•తహశీల్దార్ ఏ. అనిల్ కుమార్**

ఎండపల్లి ,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎండపల్లి మండలంలోని ఉండెడ గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు (గ్రామ సభ) కు అనూహ్య స్పందన లభించిందని.ఆవిష్కృతంగా ఉన్న సమస్యలపై రైతులు లిఖితపూర్వకంగా దరఖాస్తులు సమర్పించారు. గ్రామ రెవెన్యూ పరిధిలో వివిధ సమస్యలపై మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ తెలిపారు. ప్రతి సమస్యను ఆన్లైన్ చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, గిర్దవర్ అన్వేష్,జూనియర్ సహాయకులు సాయి కుమార్ ,మహేష్ ,రికార్డు అసిస్టెంట్ అనసూర్య, కంప్యూటర్ ఆపరేటర్ లు ,శ్రీధర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు చిలుక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్‌గఢ్ లో విరుచుపడ్డ మావోయిస్టులు

చర్ల ,జూన్ 17,( ప్రభాతవార్త ):

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిని మావోయిస్టులు హత్యచేశారు. పెద్దకొర్మా గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు దినేష్ మోడియం ఇటీవల బీజాపూర్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు.అప్పటి నుండి మావోయిస్టుల జాడ పోలీసులకు సమాచారం ఇస్తున్నాడన్న నెపంతో గ్రామస్తులను పది మంది ని బందీలుగా తీసుకెళ్లినారు.వీరిలో దినేష్ మోడియం కుటుంబంలోని జింగ్ మోడియం సోను మోడియం అనే ఇద్దరితోపాటు అనీల్ మాధ్వి అనే గ్రామస్థుడిని నక్సలైట్లు హత్యచేసారు.

# చెల్పూర్‌లో భూభారతికి పోటెత్తిన దరఖాస్తులు..

◉ ప్రతి దరఖాస్తును పరిశీలిస్తాం

◉ ఆగష్టు 15కల్లా పూర్తి చేస్తాం.. తహసిల్దార్ కనకయ్య

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖలో గతంలో ఉన్న ధరణి వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమై, ప్రతి మండలంలో వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంతో, ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ధరణి స్థానంలో భూభారతి కొత్త చట్టం తీసుకువచ్చి, అక్కరకు ఫార్మట్స్‌లను తొలగించి, ఇటు రైతాంగానికి, అటు రెవెన్యూ యంత్రాంగానికి చేదోడు, వాదోడుగా ఉండే విధంగా భూ భారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రెండోవ తేది నుండి ఆయా మండలాల రెవెన్యూ అధికార యంత్రాంగం, సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాల మేరకు రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తూ, రైతుల నుండి భూ పట్టాదారుల నుండి నేరుగా గ్రామాలకు వెళ్లి దరఖాస్తులు రెవెన్యూ శాఖలో తహసిల్దార్‌లు, డిప్యూటి తహసిల్దార్‌లు, ఆర్‌ఐలు, సిబ్బంది దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో గ్రామాలలో ప్రజల నుండి ప్రభుత్వం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తుంది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండల పరిధిలోని 12రెవెన్యూ పంచాయితీలలో నిర్వహిస్తున్న భూభారతి సదస్సులలో ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుంది. మంగళవారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సుకు రైతుల నుండి భారీ ఎత్తున దరఖాస్తులు పోటెత్తాయి. తహసిల్దార్ కె కనుకయ్య, ఆర్‌ఐలు టి శేఖర్, జి రంజీత్‌రెడ్డిలు రైతుల నుండి నేరుగా దరఖాస్తులు తీసుకుని, ఇన్‌కంప్లీట్‌గా ఉన్న కాలంలను నింపుతూ, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు భారీ ఎత్తున దరఖాస్తులు స్వీకరించి, రైతులకు రషీద్‌లు అందజేసారు. ఈ సందర్బంగా తహసిల్దార్ కనకయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ హుజూరాబాద్ మండల పరిధిలోని 12రెవెన్యూ గ్రామాలు, 13గ్రామపంచాయితీల పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 33వేల 9వందల 47 ఎకరాల విస్తీర్ణం కల్గిన భూములు ఉన్నాయన్నారు. అతిపెద్ద మేజర్ గ్రామపంచాయితీ అయిన రెవెన్యూ విస్తీర్ణం పరిధిలో ఆరువేల 16ఎకరాల 15గుంటల భూమి ఉన్నట్లు తహసిల్దార్ కనకయ్య వెల్లడించారు. గత 12రోజులుగా నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులలో అత్యధికంగా మొదటి రోజు చెల్పూర్ గ్రామంలో 387 దరఖాస్తులు వచ్చాయని, తుమ్మనపల్లి గ్రామపంచాయితీలో 219 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో నిశ్నాత్తులైన అపార అనుభవం కల్గిన రెవెన్యూ శాఖ నిపుణుల చేత భూభారతి వెబ్‌సైట్‌ను తీసుకువచ్చి, ఒక గుంట మొదలుకుని, ఎంత భూమివరకైన పట్టాదారుకు ఎక్కడ అన్యాయం జరగకుండా భూభారతి చట్టం మేలు చేస్తుందన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న సదస్సులకు అన్ని వర్గాల ప్రజల నుండి భూముల్లో చిన్న చితక జరిగిన సమస్యలతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న డ్యాకుమెంట్ల ఆధారంగా, తల్లిదండ్రుల నుండి రావల్సిన విరాసత్ ఆధారంగా, సదాబైనామా కాగితాల ఆధారంగా, సర్వే నెంబర్‌లలో పొరపాటు జరిగిన అంశాల ఆధారంగా, ప్రభుత్వ రెవెన్యూ భూభారతి చట్ట నిబంధనలకు లోబడి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ధర్మబద్దంగా పరిశీలించి, లబ్దిదారులకు మేలు చేస్తామని తహసిల్దార్ కనకయ్య రైతులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 20వ తేది వరకు సదస్సులు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులకు రషీదులు ఇచ్చి, వాటిని చట్టపరిధిలోని ఆర్డీవో ఉన్నతాధికారి సమక్షంలో పరిశీలించి, ఆగష్టు 15 స్వాతంత్ర్యం దినోత్సవం నాటికి భూభారతిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కసరత్తు చేస్తున్నామని, ఎవ్వరు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, భూభారతి చట్టం రైతులకు వెన్నుదన్నుగా నిలిస్తుందన్నారు. పాత పాస్‌బుక్‌లలో పట్టాదారుకు ఎంత భూమి ఉందో... అంత భూమి తిరిగి కొత్త పాస్‌బుక్‌లో నమోదు కాని యెడల హెచ్చు, తగ్గులు ఉన్న వాటిని పరిశీలిస్తున్నామన్నారు. హుజూరాబాద్ మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాలతో పాటు చెల్పూర్ గ్రామపంచాయితీకి సర్పంచ్‌ల కాలపరిమితి ముగిసినప్పటి నుండి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా తానే విధులు నిర్వహిస్తున్నానని, తన పంచాయితీ పరిధిలో ఒక్క కేసు కూడా పెండింగ్ లేకుండా కృషి చేస్తానని తహసిల్దార్ కనకయ్య తెలిపారు. 18వ తేది బుధవారం రెండోవ రోజు సాయంత్రం 5గంటల వరకు చెల్పూర్ గ్రామపంచాయితీలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఆ దరఖాస్తుల్లో సంబంధిత భూ ఆధారిత పత్రాల జిరాక్స్‌లు విధిగా సమర్పించాలని తహసిల్దార్ కనకయ్య ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఆశేశంగా తరలివచ్చిన ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు కమలాకర్, రాజ్‌కిరణ్, ప్రతాప్‌రాజ్‌లతో పాటు రెవెన్యూ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో 1950 నుండి 2025 మే నెల వరకు భూ రికార్డులను అధికారులు చెల్పూర్‌లో జరిగిన రైతు సదస్సుకు తీసుకువచ్చి, రైతుల సమక్షంలో పరిశీలించడం సమావేశంలో కొసమెరుపు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

◉గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

◉జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మల్లాపూర్, ప్రభాతవార్త:



పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ , పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, షీ టీమ్స్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట ఎస్.ఐ లు రాజు ,సిబ్బంది ఉన్నారు.

## 454 మార్కులతో జమ్మికుంట మండల్ టాపర్‌గా నిలిచిన శ్రీకాంత్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఇంటర్ బోర్డ్ ప్రకటించిన అడ్వాన్సుడ్ సప్లమెంటరీ ఫలితాల్లో జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరొకసారి తమ సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎంఎల్‌టి విభాగంలో వేయిగండ్ల శ్రీకాంత్ 500 మార్కులకు గాను 454 సాధించి జమ్మికుంట ఒకేషనల్ కళాశాలలో మొదటి స్థానం సాధించి జమ్మికుంట మండల టాపర్‌గా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన శ్రీకాంత్‌ను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్లా పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జమ్మికుంట ఒకేషనల్ కళాశాల ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ఒకేషనల్ కళాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐహెచ్‌హెచ్‌ఎల్ అక్రమాలపై విచారణ చేపట్టిన డిఆర్డిఏ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో 2017, 2018, 2019 సంవత్సరాలలో ఐహెచ్‌హెచ్‌ఎల్ పథకంలో జరిగిన అక్రమాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ విచారణ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డిఏ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ విచారణ చేపట్టారు. డిఆర్డిఏ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి విచారణ నేడు, రేపు అధికార బృందాలు చేపడుతున్నామని తెలిపారు. 2017, 2018, 2019 సంవత్సరాలలో ఐహెచ్‌హెచ్‌ఎల్ లబ్దిదారులకు రెండు విడతలుగా 6,000 చొప్పున డబ్బులు ఇవ్వడం జరిగిందని, కొందరికి మెటీరియల్ కూడా అందించడం జరిగిందని చెప్పారు. ఈ విచారణలో లబ్దిదారులకు డబ్బులు అందినవా లేవా అని తెలుసుకుంటారని వారు ఇచ్చే వివరాలను నివేదికగా తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని శ్రీనివాస్ తెలిపారు. విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు.



## ఇంటర్ బెటర్‌మెంట్ ఫలితాలలో కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:







సోమవారం ప్రకటించిన ఇంటర్ – 2025 బెటర్ మెంట్ ఫలితాల్లో జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో బంగారి భావన 470 మార్కుల గాను 459 మార్కులు సాధించింది. బైపిసి మొదటి సంవత్సరంలో ఉపాధ్యాయ ప్రాచి అనే విద్యార్థి 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించింది. సిఈసి మొదటి సంవత్సరంలో హర్ష అనే విద్యార్థి 500 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు, అధ్యాపక బృందం అభినందించారు.